RNI NO: APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక




ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 147, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8 వెల రూ. 2 గురువారం -27 - ఆగష్టు - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## మేం సిద్ధం.. మా దాడి మొదలవుతుంది: ఇరాన్

- ఇరాన్‌పై అమెరికా ఆంక్షలను మరింత విస్తరించడంతో మరోసారి ఉద్రిక్తతలు రాజుకుంటున్నాయి.
- ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆదాయ మార్గాలను దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా కొత్త ఆంక్షలను ప్రకటించింది. అయితే ఈ చర్యలకు తాము భయపడబోమని ఇరాన్ తేల్చిచెప్పింది.



ఇరాన్‌పై అమెరికా ఆంక్షలను మరింత విస్తరించడంతో మరోసారి ఉద్రిక్తతలు రాజుకుంటున్నాయి. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆదాయ మార్గాలను మిగతా 2లో

## త్వరలో భారత్‌కు జిన్‌పింగ్ 400 మంది బృందంతో!

- ఢిల్లీ: వచ్చే నెల ( సెప్టెంబర్) ఢిల్లీలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. అంతే కాకుండా ప్రధానితో ప్రత్యేక భేటీ సైతం జరగనున్నట్లు తెలుస్తోంది.



ఢిల్లీ: వచ్చే నెల ( సెప్టెంబర్) ఢిల్లీలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. అంతే కాకుండా ప్రధానితో ప్రత్యేక భేటీ సైతం జరగనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు మిగతా 2లో

## 'అర్హత లేని వ్యక్తులను కలవాలనుకున్నారు'



- రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితమన్న కిషన్‌రెడ్డి
- అమెరికా టూర్‌కు అనుమతి రాలేదని వెల్లడి
- అర్హత లేని వ్యక్తులతో భేటీ అవ్వాలనుకున్నారని వ్యాఖ్య
- మమ్దానీపై కిషన్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు
- సీఎం హోదాకు తగిన వారినే కలవాలని సూచన

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనపై చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వంపై సీఎం చేసిన ఆరోపణలు అర్థరహితమని మండిపడ్డారు. ఢిల్లీలో మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కేంద్రం అనుమతి రాకముందే రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనను హడావుడిగా ఖరారు చేసుకున్నారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి గతంలో మిగతా 2లో

## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను వేగవంతం చేయండి

- ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి... అంతా ఇన్‌స్టాగ్రామ్‌లో నడుస్తోంది
- సాంకేతికతను ఉపయోగించుకోకపోతే అవుట్‌డేట్ అవుతారు
- రూ.100 కోట్లకు ఎకరం అమ్మి సంకలు గుద్దుకున్నారు... నేను రూ.260 కోట్లకు అమ్మా
- సోషల్ మీడియాను బీఆర్ఎస్ బాగా ఉపయోగిస్తోంది... మనం చెక్ పెట్టకపోతే ఎలా?
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం
- మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
- ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు.
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు.
- న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించారు

### ఇది జెన్‌జీ యుగం





మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని ఆదేశించారు.ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. మిగతా 2లో

## ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి సంక్షేమమే టీడీపీ ధ్యేయం




- కష్టకాలంలో అండగా నిలిచారు: చంద్రబాబు అరెస్టును గుర్తు చేసుకుని బళ్ళారిలో లోకేశ్ భావోద్వేగం
- రాయదుర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- రాయలసీమకు సుజ్లాన్ భరోసా.. రూ.10 వేల కోట్ల ప్రాజెక్టుకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన
- రూ.10,000 కోట్ల పెట్టుబడితో 1,325 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- ప్రాజెక్టు ద్వారా 4,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు

ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన రంగం కొత్త ఊపు అందు కుంది. పవన విద్యుత్ రంగంలో రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి తరలివచ్చింది. అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గంలో ప్రఖ్యాత సుజ్లాన్ సంస్థ రూ.10,000 కోట్ల భారీ పెట్టుబడితో నెలకొల్పనున్న విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన మిగతా 2లో

## క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయం

### స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం

- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు
- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని హెచ్చరిక
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య



స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన మిగతా 2లో

## గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రాజెక్టులో తాటివనాల ప్రక్రియ షురూ



- 'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది
- తీరప్రాంతం వెంబడి 5,499 హెక్టార్లలో తాటి వానాలను ఏర్పాటు చేస్తున్నామన్న పవన్
- తుపాన్లు సంభవించినప్పుడు తీరప్రాంత గ్రామాలకు రక్షణ గోడలా పనిచేస్తాయని వెల్లడి
- కఠిన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకునే శక్తి తాటిచెట్లకు ఉందని వ్యాఖ్య

రాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన మిగతా 2లో

## డబ్బు దురాశలో రాత్రికి రాత్రి భూములన్నీ పొంగులేటి 22ఏ లో పెట్టాడు

### ముఖ్యమంత్రి, పొంగులేటి ఏజెంట్లు కాలనీల మీద పడి తిరుగుతున్నరు : హరీశ్ రావు

- కుత్బుల్లాపూర్‌లో 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు.
- పద్మారావు నగర్ ఫేజ్ 1 కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి చెబుతున్నడు.
- 58 సంవత్సరాల కింద లే అవుట్ అయిందన్నా.. నేను సెకండ్ పర్చేజర్‌ను (కొనుగోలుదారు). గిప్పుడు తీసుకొనిపోయి దాన్ని 22ఏలో పెట్టుడు.. ఇదేం పిచ్చితనం.. ఇదేం తుగ్లక్ చర్య అని చెప్తున్నడని అన్నారు.



కుత్బుల్లాపూర్‌లో 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. పద్మారావు నగర్ ఫేజ్ 1 కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి చెబుతున్నడు. 58 సంవత్సరాల కింద లే అవుట్ అయిందన్నా.. మిగతా 2లో

## సాదిక్ ఖాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



- కాకినాడ పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం విషాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు.
- ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సాదిక్ ఖాన్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అతడికి సహకరించిన వారిని కూడా విచారించాలన్నారు.

కాకినాడ పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం విషాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షుడు మిగతా 2లో

## పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

### ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం

- నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం.. చంద్రబాబు ఎమోషనల్ ట్వీట్
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టుపై కీలక ప్రకటన చేశారు. మిగతా 2లో




## మీరెన్ని కేసులు పెట్టినా.. నా గొంతు ఆగదు



- తనపై నమోదైన కేసులన్నీ ప్రస్తుతం ఎఫ్ఐఆర్ దశలోనే ఉన్నాయని, ఇప్పటివరకు ఛార్జ్‌షీట్లు దాఖలు చేయలేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అన్నారు.
- ఒకే ఘటనకు సంబంధించి పలు కేసులు నమోదు చేసి తనను వేధించాలని చూస్తున్నారని చెప్పారు.
- రాజకీయ విమర్శలు చేసినందుకే కేసులు పెడుతున్నారని, వాటికి భయపడేది లేదని స్పష్టం చేశారు. మిగతా 2లో

RNI : APTEL/25/A0168
మహి న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



గురువారం - 27 - ఆగష్టు - 2026

## మేం సిద్ధం.. మా దాడి మొదలవుతుంది: ఇరాన్

దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా కొత్త ఆంక్షలను ప్రకటించింది. అయితే ఈ చర్యలకు తాము భయపడబోమని ఇరాన్ తేల్చిచెప్పింది. ఆంక్షలను ఎదుర్కొనేందుకు 'పూర్తిగా సిద్ధంగా ఉన్నామని' ప్రకటించడంతోపాటు.. అవసరమైతే అమెరికా ప్రయోజనాలు, కీలక ఇంధన మార్గాలపై ఎదురుదాడికి దిగుతామని హెచ్చరించింది.అమెరికా కొత్త ఆంక్షలపై ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘర్ ఘలీబాఫ్ తీవ్రంగా స్పందించారు. అమెరికా చేస్తున్న ఆంక్షల బెదిరింపులనూజూవతీఫ్అశీఅ జుషీశీఅశీఎఅఎ ాబ్ఘ్షుర్ ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. ఇరాన్ ప్రధాన వాణిజ్య భాగస్వాములు కూడా అమెరికా ఒత్తిడికి తలొగ్గబోరని ధీమా వ్యక్తం చేశారు. అలాగే.. అమెరికా మరిన్ని దేశాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకునే స్థితిలో లేదని ఘలీబాఫ్ వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేస్తున్న దేశాలు అమెరికా హెచ్చరికలను పెద్దగా పరిగణనలోకి తీసుకోవడం లేదని తమకు సమాచారం అందుతోందన్నారు. దీంతో ఆంక్షల విషయంలో అమెరికా ఒత్తిడికి దీటుగా దౌత్య, ఆర్థిక మార్గాల్లో ప్రతిఘటనకు ఇరాన్ సిద్ధమవుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి.ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానిజాదే అమెరికాకు మరింత ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. కొత్త ఆంక్షలను ఎదుర్కొనేందుకు ఇరాన్ 'పూర్తిగా సిద్ధంగా ఉంది' అని ప్రకటించారు. అమెరికా తమపై ఆర్థిక దాడికి దిగితే.. తమ వద్ద కూడా ప్రతిస్పందించేందుకు అవసరమైన సాధనాలు ఉన్నాయని స్పష్టం చేశారు. "ఇక మేం కేవలం రక్షణాత్మక చర్యల కోసమే పరిమితం కాబోం. శత్రువులు మా నుంచి దాడిని ఎదురుచూడాల్సి ఉంటుంది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి. చైనా, రష్యాలు అమెరికా తాజా చర్యలను అంగీకరించలేదని, ఇతర దేశాలు కూడా వాషింగ్టన్ ఒత్తిడికి తలొగ్గకపోవచ్చని మదానిజాదే పేర్కొన్నారు.ఆర్థిక ఆంక్షల విషయంలో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ హొస్సేన్ మొహెబ్బీ కూడా అమెరికాను హెచ్చరించారు. ఇరాన్ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటే.. అమెరికా కీలక ప్రయోజనాలు, ఇంధన రవాణా మార్గాలపై భారీ దెబ్బలు తప్పవని హెచ్చరించినట్లు ఇరాన్ మీడియా పేర్కొంది. అంతేకాదు.. గల్ఫ్ ప్రాంతం నుంచి చమురు ఎగుమతులను మరింత తగ్గించే అవకాశం ఉందని కూడా ఇరాన్ సంకేతాలు ఇచ్చింది. అదే జరిగితే ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇప్పటికే ఉద్రిక్తతలకు కేంద్రంగా మారిన హర్మూజ్ జలసంధిలో పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారే ప్రమాదం ఉంది.

## త్వరలో భారత్‌కు జిన్‌పింగ్ 400 మంది బృందంతో!

నెలకొన్న నేపథ్యంలో జిన్‌పింగ్ పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. 2020లో గల్వాన్ లోయ ఘర్షణల తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇరుదేశాలు సరిహద్దులో భారీగా సైన్యాన్ని, ఆయుధాలను మోహరించాయి. దానితో పాటు అరుణాచల్ ప్రదేశ్ విషయంతో చైనా తరచుగా కయ్యానికి కాలు దువ్వడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు భారత్‌లో జరిగే బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్ హాజరుకానున్నట్లు కథనాలు ప్రచురితమవుతున్నాయి. అంతేకాకుండా ఈ సారి ఆయన బృందంలో సుమారు 400 మంది అధికారులు ఉండవచ్చని తెలుస్తోంది. చివరిసారిగా 2019లో షీ జిన్‌పింగ్ చివరిసారిగా భారత్‌కు వచ్చినప్పుడు ఆయన వెంట వచ్చిన అధికారుల సంఖ్యతో పోలిస్తే ఇది రెండింతల కంటే ఎక్కువ. ఒక భారతీయ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, ప్రస్తుతం చైనా అధికారులు హోటళ్లు, ఇతర భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రోటోకాల్స్‌ను ఖరారు చేసే పనిలో బిజీగా ఉన్నాట్లు తెలిపారు. అయితే, షీ జిన్‌పింగ్ తుది ప్రయాణ వివరాలను చైనా ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అలాగే భారత్-చైనా మధ్య ఆయనకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మధ్య జరిగే అవకాశం ఉన్న ద్వైపాక్షిక సమావేశంపై సైతం ఇంకా తుది ప్రకటన రాలేదు.కాగా షీ జిన్‌పింగ్ భారత్ పర్యటనపై ఊహాగానాలు కొనసాగుతున్న సమయంలోనే, భారత జాతీయ భద్రతా సలహాదారు (చీూూ) అజిత్ దోవల్ చైనాలో పర్యటిస్తున్నారు.మంగళవారం దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో సరిహద్దు సమస్యలు, భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలకు సంబంధించిన విస్తృత అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

## 'అర్హత లేని వ్యక్తులను కలవాలనుకున్నారు'

అమెరికా, లండన్ సహా ఇతర దేశాలకు వెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈసారి మాత్రం స్పష్టమైన పరిపాలనా కారణాలతో విదేశాంగ శాఖ అనుమతి ఇవ్వలేదని చెప్పారు. విదేశీ పర్యటనల్లో ముఖ్యమంత్రి ఎవరిని కలుస్తారు? ఆ సమావేశాలతో దేశానికి ఏమైనా ప్రయోజనం ఉందా? అనే అంశాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తుందని వివరించారు.అమెరికా పర్యటనలో రేవంత్‌రెడ్డి అర్హత లేని వ్యక్తులను కలవాలని నిర్ణయించుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. పాకిస్థాన్‌కు అనుకూలంగా వ్యవహరించే, భారత్‌పై విమర్శలు చేసే వ్యక్తితో సమావేశం ఎందుకని ప్రశ్నించారు. ప్రధాని మోదీని ఉగ్రవాదితో పోల్చిన వ్యక్తి న్యూయార్క్ మేయర్ మమ్దానీ కాదా? అని నిలదీశారు. న్యూయార్క్‌లో హిందువుల పండుగలపై ఆంక్షలు విధించిన వ్యక్తితో సీఎం భేటీ కావడం ఏంటని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి తన హోదాకు తగిన వ్యక్తులతోనే చర్చలు జరపాలని కిషన్‌రెడ్డి సూచించారు. సీఎం స్వయంగా విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. పెట్టుబడుల కోసం అధికారుల బృందాన్ని పంపినా ప్రయోజనం ఉంటుందని చెప్పారు. 2005లో గుజరాత్ సీఎంగా ఉన్న నరేంద్ర మోదీ అమెరికా పర్యటనను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్న విషయాన్ని కూడా కిషన్‌రెడ్డి గుర్తు చేశారు.

## ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి సంక్షేమమే టీడీపీ ధ్యేయంద

రాయలసీమ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్లు మండలం, హులికెర గ్రామం వద్ద ఈ భారీ ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగింది. మొత్తం 1,325 మెగావాట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న ఈ పవన విద్యుత్ ప్రాజెక్టులను రాయదుర్గం, ఉరవకొండ, కల్యాణదుర్గం నియోజకవర్గాల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సుజ్లాన్ సంస్థ నూతనంగా ఏర్పాటు చేసిన 'ఞ144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్'ను కూడా మంత్రి లోకేశ్ అధికారికంగా ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రాజెక్టుకు సంబంధించిన ఆడియో విజువల్ (ఏవీ) ప్రదర్శనను వీక్షించారు. అంతకుముందు బళ్లారి సమీపంలోని హలకుంది గ్రామంలో ఉన్న సుజ్లాన్ బ్లేడ్ స్టాక్ యార్డును మంత్రి సందర్శించి, అక్కడి విండ్ టర్బైన్‌పై తన సంతకం చేశారు.ఈ సందర్భంగా సుజ్లాన్ ప్రతినిధులు ప్రాజెక్టు విశేషాలను మంత్రికి వివరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో 1,700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యంతో అతిపెద్ద విండ్ భాగస్వామిగా ఉన్న సుజ్లాన్, తన కార్యకలాపాలను మరింత విస్తరిస్తోంది. 2030 నాటికి రాష్ట్రంలో అదనంగా మరో 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను స్థాపించడమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. పవన విద్యుత్ ఉత్పత్తిలో ఏపీని కీలక కేంద్రంగా మార్చేందుకు ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కీలక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం ఎంపీ అంబికా జి. లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం), అమిలినేని సురేంద్రబాబు (కల్యాణదుర్గం), దగ్గుపాటి వెంకట ప్రసాద్ (అనంతపురం అర్బన్) పాల్గొన్నారు. సుజ్లాన్ గ్రూప్ తరఫున కో-ఫౌండర్, వైస్ ఛైర్మన్ గిరీష్ తంతి, సీఈవో అజయ్ కపూర్, అడ్వైజర్ వి.బి. రావు, ఇతర భాగస్వామ్య సంస్థలైన టాటా పవర్ ఎండీ సంజయ్ బంగా, టొరెంట్ పవర్ డైరెక్టర్ జిగీష్ మెహతా, వారీ ఎనర్జీస్ సీఎండీ హితేష్ దోషి, ఎన్ఆర్ఈడీసీఏపీ లిమిటెడ్ వీసీ, ఎండీ ఎమ్. కమలాకర బాబు, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## సాదిక్ ఖాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

పీవీఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ సాదిక్ ఖాన్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అతడికి సహకరించిన వారిని కూడా విచారించాలన్నారు. బ్లాక్‌మెయిల్, బెదిరింపులు, ఆర్థిక దోపిడీ, బలవంతపు మత మార్పిడి వంటి ఆరోపణలు సహా అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని కోరారు. మహిళలు, యువతులపై వేధింపుల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, బాధితుల ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయరాదన్నారు. లవ్ జిహాద్ పేరుతో ఆరోపణలు ఎదురవుతున్న ఘటనలపై కూడా సమగ్ర విచారణ జరిపి, నేరం రుజువైతే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నూకరాజు కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ ప్రజల తరఫున పోరాడుతుందని, నేరస్థులకు రాజకీయ, సామాజిక, ఆర్థిక పలుకుబడి ఉన్నా చట్టం ముందు సమానమేనని మాధవ్ స్పష్టం చేశారు.

## మీరెన్ని కేసులు పెట్టినా.. నా గొంతు ఆగదు

తనపై నమోదైన కేసులన్నీ ప్రస్తుతం ఎఫ్ఐఆర్ దశలోనే ఉన్నాయని, ఇప్పటివరకు ఛార్జ్‌షీట్లు దాఖలు చేయలేదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. ఒకే ఘటనకు సంబంధించి పలు కేసులు నమోదు చేసి తనను వేధించాలని చూస్తున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు చేసినందుకే కేసులు పెడుతున్నారని, వాటికి భయపడేది లేదని స్పష్టం చేశారు.తనపై వరుస కేసుల వ్యవహారంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు మంగళవారం ఉదయం మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై సోషల్ మీడియాలో పోస్టు పెట్టినందుకు సీఐడీతో పాటు మరో కేసు నమోదు చేశారని, ఇటీవల పట్టాభిపురం పోలీసులు కూడా తనపై కేసు పెట్టారని తెలిపారు. తన అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో 'ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన పార్టీ' అంటూ పాటను పోస్టు చేశానని చెప్పారు. చంద్రబాబు తరచూ 'గొడ్డలి పార్టీ' అంటూ విమర్శలు చేస్తున్న నేపథ్యంలో దానికి కౌంటర్‌గా 'వెన్నుపోటు పార్టీ' అంటూ రాజకీయ వ్యంగ్యంతో పోస్టు చేశానన్నారు.వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై ఏఐ వీడియోలతో అత్యంత అవమానకరంగా పోస్టులు పెట్టిన వారిపై తాను ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు కేసులు నమోదు చేయలేదని అంబటి ఆరోపించారు. అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా? అని ప్రశ్నించారు. రాజకీయ విమర్శలు, వ్యంగ్యాలు ప్రజాస్వామ్యంలో సాధారణమేనన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా ఎందుకు వ్యవహరించలేకపోతున్నారని అంబటి నిలదీశారు."రాజకీయ విమర్శలు చెయ్యకూడదా?. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయనపై వ్యంగంగా అనేక చర్యలు కనిపించాయి. ఎన్టీఆర్‌ను పోలిన వేషధారణతో క్యారెక్టర్‌తో హీరో కృష్ణ ఏకంగా సినిమాలు తీశారు. ఆ కాలంలో ఇలాంటివేవీ జరగలేదే" అని అంబటి గుర్తు చేశారు.

## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను వేగవంతం చేయండి

కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు.మంగళవారం బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, నవీణా కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఇది జెన్‌జీ యుగమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టుకుని వినియోగించుకోకపోతే కాలం చెల్లినవారవుతారని (అవుట్‌డేట్) ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'సోషల్ మీడియా విస్తృతంగా వ్యాపిస్తోంది. ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి. ఇప్పుడు యువత ఇన్‌స్టాగ్రాంలో హల్‌చల్ చేస్తోంది. మనం కూడా ఆ బాట పట్టాలి. ఇన్‌స్టాగ్రాం ఖాతాలు తెరిచి ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయాలి' అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. రేవంత్ సోమవారం విలేకరుల సమావేశం అనంతరం కాసేపు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమై తాజా రాజకీయ పరిణామాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాను బీఆర్ఎస్ విస్తృతంగా వినియోగిస్తోందని, దీనికి చెక్ పెట్టేలా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పనిచేయాలన్నారు. 'నాడు ఎకరం రూ.100 కోట్లకు అమ్మితేనే సంకలు గుద్దుకున్నారు. కానీ నేను ఎకరం రూ.260 కోట్లకు అమ్మా. రాష్ట్రంలో రియల్‌ఎస్టేట్ రంగం ఊపందుకుంటోంది. ఇటీవలి కాలంలో రియల్ కార్యకలాపాలు 18 శాతం పెరిగాయని నివేదికలు చెపుతున్నాయి. ఇవేవీ సోషల్‌మీడియాలో కనిపించవు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ కోసం స్మార్ట్ కార్డులు తెచ్చాం.కానీ సంగారెడ్డిలో పంపిణీ చేసిన ఆ ఒక్క రోజే ప్రచారం జరిగింది. కానీ, ఆ తర్వాత అందరూ మర్చిపోయారు' అని చెప్పారు. ఎమ్మెల్యేలందరూ వారి కార్యక్రమాలతోపాటు రాష్ట్ర పార్టీ, ఏఐసీసీ కార్యక్రమాలను కూడా సోషల్ మీడియాలో పెట్టాలని, ఇందుకోసం ఎమ్మెల్యేల దగ్గర పనిచేసే సిబ్బందికి ఐ అండ్ పీఆర్ శాఖతో ఓరియంటేషన్ క్లాస్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మనందరం కలిసి పనిచేసినట్లే వచ్చే ఎన్నికల్లో కూడా పనిచేస్తే 100కు పైగా సీట్లు గెలుస్తామన్నారు. అలాగే, 22ఏ భూముల గురించి ఎవరూ మాట్లాడొద్దని. ఇది మన హయాంలోనే వచ్?చింది కాదని, ఈ సమస్య బీఆర్ఎస్ హయాంలో కూడా ఉందని చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

వివాదాలొద్దు...

ఎమ్మెల్యేలందరూ వివాదాల జోలికి వెళ్లకుండా నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ సూచించారు. తమ తమ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులను గ్రీన్ చానల్ ద్వారా విడుదల చేస్తామని, వెంటనే ఆ పనుల మీద దృష్టి పెట్టాలని సూచించారు. వచ్చే నెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, కార్యక్రమ నిర్వహణకు సంబంధించి విప్‌లు సభ్యులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, వీర్లపల్లి శంకర్, ప్రేమ్ సాగర్ రావు, నవీన్ యాదవ్, మట్టా రాగమయి, మందుల సామేల్, వెడ్మ బొజ్జు, కోరం కనకయ్య, తోట లక్ష్మీకాంతరావు, రాందాస్ నాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్, బత్తుల లక్ష్మారెడ్డి, మనోహర్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, కె.ఆర్.నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మురళీ నాయక్, యశస్విని రెడ్డి, ఎంపీలు కడియం కావ్య, రఘువీర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారం లేకపోతే ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నామో అందరికీ తెలుసునని డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యానించారు. అధికారం వచ్?చిన తర్వాత కష్టపడుతున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఒకరిద్దరి ప్రయోజనాల కోసం పార్?టని, ప్రభుత్వాన్ని ఫణంగా పెట్టుకోలేమని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టేలా అందరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మితా పటేల్ తనపై చేసిన ఆరోపణలు, విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా స్పందించడానికి నిరాకరించారు.

## పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం

ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 30 ఏళ్ల క్రితం తాను తీసుకున్న సంకల్పం ఇప్పుడు నెరవేరిందంటూ పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు మంగళవారం 'ఎక్స్' వేదికగా తన భావాలను పంచుకున్నారు. "వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు" అంటూ ట్వీట్ చేశారు. 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు తాను శంకుస్థాపన చేసిన ఫొటోను కూడా ఈ సందర్భంగా జత చేశారు.ప్రతి రైతు పొలానికి నీరు అందించడంతో పాటు ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలన్నదే తన సంకల్పమని చంద్రబాబు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి సాగునీరు, తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలకు ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించి, ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని సీఎం తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం విజయవాడ లోక్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆయనతో ఏపీ లోకాయుక్తగా ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై జస్టిస్ మల్లిఖార్జునరావుకు అభినందనలు తెలిపారు. లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ మల్లిఖార్జునరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లోక్ భవన్ లో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు గవర్నర్, ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, న్యాయశాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు.ఈ చారిత్రక ఘట్టానికి మార్కాపురం జిల్లా వేదిక కానుందని, ఈ సందర్భంగా నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందిస్తున్నామని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం తాను తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందని, తీవ్ర కరవు ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో ఇది గొప్ప మార్పు తీసుకువస్తుందని అన్నారు. ఈ మేరకు 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన నాటి ఫొటోను ప్రస్తుత ట్వీట్‌కు జత చేశారు.ఈ ప్రాజెక్టుతో తరతరాలుగా కరవుతో పోరాడుతున్న ప్రజలకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 పూర్తయితే మరో 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కేవలం సాగునీరే కాకుండా, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. "దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుంది" అని ఆయన అభివర్ణించారు.ప్రాజెక్టుతో పాటు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తామని చెప్పారు. "ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే సీబీఎన్ అనే నేను' సంకల్పం" అని చంద్రబాబు తన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ 'నేను...' అనే స్ఫూర్తితో పనిచేసి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.వెలిగొండ జలసిరులు.. 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పమంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. సంకల్పం నెరవేరిందంటూ ఎక్స్ వేదికగా ఆయన తన భావాలను వ్యక్తం చేశారు. ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కాబోతోంది. ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. రైతుల పొలాలకు నీరు, యువకులకు ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా సంకల్పించానని చెప్పారు. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలను ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత సమస్య చూపిస్తామంటూ హామీ ఇచ్చారు. ఇంటింటికి కుళాయి ద్వారా ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత సమస్య చూపిస్తామంటూ సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు తాను శంకుస్థాపన చేసిన ఫొటోను ఆయన జతచేశారు.అభివృద్ధి చేసిన 'గౌర్మే పాప్‌కార్న్‌కా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు.

## క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయం

సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు.పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ -- వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ - కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60-70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఈ ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను తక్షణమే ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలతో పాటు మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, స్థానిక మత్స్యకారుల సహాయాన్ని కూడా తీసుకోవాలని సూచించారు.కాకినాడ గ్రామీణ మండలం సూర్యారావుపేట పరిధిలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద ఆదివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. చీడిగ గ్రామానికి చెందిన కవల సోదరులు అనసూరి వీరబాబు, శ్రీగణేశ్ సాయిరామ్.. తమ స్నేహితులైన పడాల యువకిశోర్ (ఇంద్రపాలెం), కాదా ఆదిత్య వెంకట సందీప్ కుమార్‌తో కలిసి సముద్ర స్నానానికి వెళ్లారు. వీరంతా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద కెరటం వీరబాబు, యువకిశోర్‌ను సముద్రంలోకి లాక్కెళ్లింది.ప్రమాదాన్ని గమనించిన బీటెక్ విద్యార్థి శ్రీగణేశ్ సాయిరామ్, మరో ఇంటర్ విద్యార్థి సందీప్ కుమార్ సురక్షితంగా బయటపడ్డారు.

## డబ్బు దురాశలో రాత్రికి రాత్రి భూములన్నీ పొంగులేటి 22ఏ లో పెట్టాడు

నేను సెకండ్ పర్చేజర్‌ను (కొనుగోలుదారు). గిప్పుడు తీసుకొనిపోయి దాన్ని 22ఏలో పెట్టుడు.. ఇదేం పిచ్చితనం.. ఇదేం తుగ్లక్ చర్య అని చెప్తున్నడని అన్నారు.చంద్రశేఖర్ ముదిరాజ్ స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ.. మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే విల్లాకు రూ.30 వేలు, ఫ్లాటుకు రూ.30 వేలు ఆ పైసలు తీసుకుపోతనే గవర్నమెంట్‌లో పని అయితది.. ఏజెంట్లు తిరుగుతున్నరన్నా అని చెప్తున్నడు. అంటే 22ఏలో పెట్టుడు ముఖ్యమంత్రి, పొంగులేటి ఏజెంట్లు ఇవాళ కాలనీల మీద, గ్రామాల మీద పడి తిరుగుతున్నరు. మీరు డబ్బులు ఇయ్యండి.. 22ఏలో నుంచి తీసేస్తమంటురన్నాడని హరీశ్ రావు తెలిపారునిన్న ఒకాయన తెలంగాణ భవన్‌కు వచ్చిండు.. అమీన్‌పూర్ అనుకుంటా..మా భూమి ఎందుకు 22ఏలో పెట్టిర్రు అని ఎమ్మార్వో దగ్గరకు పోయిండట. మాకు తెల్వదు.. ఆర్డీవోను పోయి అడుగుపో అన్నడట. ఆర్డీవో దగ్గరకు పోతే పోయి కలెక్టర్‌ను అడుగుపో అన్నడట. ఇది నేను కాదు.. గవర్నమెంట్ నిర్ణయం తీసుకున్నది. గవర్నమెంట్‌ను అడుగుపో అన్నడట. బయటకు వచ్చినంక ఓ బ్రోకర్ కలిసిండట. చూడు బై వట్టిగా తీసేస్తరా..? బర్రె పాలు ఉత్తగనే ఇస్తదా.. సొప్ప వేస్తేనే పాలు ఇస్తది. గదేందో చూసుకోపో అంటుండట. ఈ 22ఏ వెనుకున్న కథేందంటే కమీషన్లు దొబ్బుడని హరీశ్ రావు ఫైర్ అయ్యారు.ఎవడు ఈ భూములను నిషేధిత జాబితాలో పెట్టమని చెప్పాడని హరీశ్ రావు ప్రశ్నించారు. ఇన్ని లక్షల మంది నిద్ర లేని రాత్రులు గడపడానికి కారకుడైన వాడిని శిక్షించాలి ఈ భూములను రేపు నిషేధిత జాబితా నుండి తీసేసినా, మళ్లీ పెడతారేమో అని భయపడి కొనడానికి ఎవరైనా ముందుకు వస్తారా..? ఇవాళ ఆస్తుల విలువ పడిపోయి.. ఇంతమందిని ఆగం చేయడానికి కారణమైనోడు ఎవడో తెలియాలి కదా.. అన్నారు. దీనిపై ఎంక్వైరీ జరగాలా.. వద్దా..? అందుకే దీని మీద తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టామంటున్నారు. మర్యాద కొద్దీ తీసి.. తప్పు చేసిన వాడిని శిక్షించి నిర్ణయం తీసుకుంటే మీరు బతుకుతరు. పరిష్కరించకపోతే ఈ ప్రజల పాదాల కింద నలిగి చస్తరు జాగ్రత్త అని హెచ్చరించారు.కుత్బుల్లాపూర్‌లో 22ఏ బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానంద, మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇన్ని వందల మంది ఇన్ని కాలనీల ప్రెసిడెంట్లు మా భూములు 22ఏలో పెట్టారని ఇక్కడికి ఎందుకు వచ్చారని అడుగుతున్నా..? అంటే పెట్టుడు నీ వంతు.. దరఖాస్తులు పెట్టి ఆఫీసుల చుట్టూ తిరుగుడు ప్రజల వంతా.. తప్పు చేసింది నువ్వు.. చేసిన తప్పును నువ్వే సవరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డిమాండ్ చేశారు.ప్రజలెందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పెట్టాలి. ప్రజలకెందుకు శిక్ష.. ప్రజలెందుకు ఆఫీసుల చుట్టూ తిరగాలి అని హరీశ్ రావు ప్రశ్నించారు. ఇవాళ ఒక భూమి, రెండు భూములను కాదు.. లక్షలాది మంది ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రి నిషేధిత జాబితాలో పెట్టి కంటినిండా నిద్రలేకుండా చేశారన్నారు. తప్పు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిదని.. నువ్వు తప్పు చేస్తే ప్రజలకు శిక్ష ఎందుకు అని హరీశ్ రావు ప్రశ్నించారు. తప్పు ప్రభుత్వానిది.. శిక్ష ప్రజలదా.. నువ్వు రాత్రికి రాత్రి అత్యాశకు పోయి.. డబ్బులు సంపాదించాలనే దురాశలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ భూములన్నీ 22ఏలో పెట్టిండు.నీ డబ్బు దురాశనే నీ దు:ఖానికి ఏదో ఒక రోజు కారణమవుతదని మిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ అని వారించారు. దురాశ ఎన్నటికైనా చేటే.. నువ్వు ఈ భూములన్నీ 22ూాలో పెట్టాలే.. కమీషన్లు క?ట్టాలే. 30 శాతం వసూలు చేయాలని చేసిన ఒక కుట్రతో ఇవాళ లక్షలాది మంది ప్రజల జీవితాలు ఆగమైనయన్నారు.

## గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రాజెక్టులో తాటివనాల ప్రక్రియ షురూ

రక్షణ కవచాన్ని ఏర్పరచేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టులో భాగంగా తాటివనాలను పెంచే ప్రక్రియను ప్రారంభించి నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. తీరప్రాంతం వెంబడి సుమారు 5,499 హెక్టార్ల పరిధిలో ఈ తాటి వనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.ప్రస్తుతం తాటికాయల సీజన్ నడుస్తుండటంతో, అటవీశాఖ ద్వారా తాటి గింజలను సేకరించి తీరప్రాంతాల్లో నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రకృతి విపత్తులు, తుపాన్లు సంభవించినప్పుడు ఉగ్రరూపం దాల్చే ఈదురుగాలుల నుంచి తీరప్రాంత గ్రామాలకు ఈ తాటివనాలు ఒక సహజ రక్షణ గోడలా పనిచేస్తాయని పవన్ కల్యాణ్ తెలిపారు.తీరప్రాంతాల్లో ప్రత్యేకంగా తాటిచెట్లనే ఎంచుకోవడానికి గల కారణాలను వివరిస్తూ... ఉప్పునీరు, హోరు గాలులు ఉండే కఠినమైన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకుని నిలబడే శక్తి తాటిచెట్లకు మాత్రమే ఉంటుందన్నారు. ఇసుక, బుసక, ఉప్పు నేలలతో పాటు ఒండ్రు నేలల్లో సైతం ఇవి పెరుగుతాయని పేర్కొన్నారు. తాటిచెట్లు బాగా ఎత్తుగా పెరిగే లక్షణం కలిగి ఉండటం వల్ల సముద్ర గాలులను సమర్థవంతంగా అడ్డుకుంటా యని, అంతేకాకుండా వీటి వేర్లు నేలను బలంగా పట్టి ఉంచడం ద్వారా తీరం కోతకు గురికాకుండా కాపాడుతాయని ఉపముఖ్య మంత్రి వివరించారు. గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో తాటివనాలను పెంచే ప్రక్రియ మొదలైనట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన రక్షణ కవచంలో భాగంలో ఈ గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును చేపట్టామని తెలిపారు. తీరప్రాంతం వెంబడి సుమారు 5,499 హెక్టార్ల పరిధిలో తాటివనాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాటికాయల సీజన్ జరుగుతుండటంతో.. తాటి గింజల్ని సేకరించి.. వాటిని తీరప్రాంతంలో నాటేందుకు అటవీశాఖ శ్రీకారం చుట్టిందని పవన్ వివరించారు. ప్రకృతి విపత్తులు సంభవించినపుడు ఈ తాటివనాలు తీరప్రాంత గ్రామాలకు ఈదురుగాలుల నుంచి రక్షణనిస్తాయన్నారు. తాటివనాలనే ఏర్పాటు చేయడానికి గల కారణం.. అవి ఉప్పునీరు, హోరు గాలులతో ఉండే తీరప్రాంతాల్లోని కఠిన వాతావరణ పరిస్థితుల్ని తట్టుకుని నిలబడుతాయని తెలిపారు. ఇసుక, బుసక, ఉప్పు నేలలు, ఒండ్రు నేలల్లో కూడా పెరిగే సామర్థ్యం తాటిచెట్టుకు ఉందన్నారు. ఎత్తుగా పెరిగే లక్షణం ఉండటంతో సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా పనిచేస్తుందన్నారు. అలాగే తాటివేర్లు నేలను గట్టిగా పట్టి ఉండటం వల్ల తీరం కోతకు గురికాకుండా కూడా ఉంటుందన్నారు.మద్యం బ్రాండ్లకు మాత్రం నోటిఫికేషన్లు జారీ చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

# చిన్న తప్పు కూడా పెద్ద నష్టం కలిగిస్తుంది

## ఇంటర్న్‌లకు నిర్మలా సీతారామన్ కీలక సందేశం

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో నిర్మలా సీతారామన్ సమావేశం

ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలని నిర్మల సూచన

మనం చేసే తప్పు ఇతరులకు నష్టం కలిగించవచ్చన్న నిర్మల



ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పీఎంఐఎస్) కింద పనిచేస్తున్న ఇంటర్న్‌లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె యువతకు ముఖ్యమైన సందేశం ఇచ్చారు. "మీరు ఏ పని చేసినా జాగ్రత్తగా, పరిపూర్ణంగా చేయాలి. ఎందుకంటే చిన్న తప్పు కూడా వేరొకరికి తీవ్ర పరిణామాలు కలిగించవచ్చు" అని ఆమె చెప్పారు. మోటార్‌సైకిల్ తయారీలో ఒక చిన్న భాగంలో తప్పు జరిగితే, కొనుగోలు చేసిన వ్యక్తికి ప్రమాదం, నష్టం కలగవచ్చని ఉదాహరణగా చెప్పారు. బ్యాంకింగ్ రంగంలో కూడా ఒక వెయ్యి రూపాయల బదులు లక్ష రూపాయలు పంపితే నష్టం ఎవరికి వస్తుందని ప్రశ్నించారు. డిజిటల్ సమాచారం నిర్వహణలో తప్పు జరిగితే కస్టమర్‌కు కొత్త సమస్యలు వస్తాయని హెచ్చరించారు. "మీరు నష్టపోరు, వేరొకరు భరించాల్సి వస్తుంది. కాబట్టి ప్రతి క్షణం పరిపూర్ణంగా పని చేయండి" అని ఆమె సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల నుంచి వచ్చిన ఇంటర్న్‌లు పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు సంపాదిస్తున్నారని నిర్మలా సీతారామన్ అభినందించారు. పీఎంఐఎస్ పథకం ద్వారా యువతకు భారత్‌లోని టాప్ 500 కంపెనీల్లో 12 నెలల హ్యాండ్స్-ఆన్ అనుభవం లభిస్తోందని, విద్యా-పరిశ్రమ మధ్య గ్యాప్‌ను తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపారు.

# ట్వీట్లతోనో, స్పీచ్ లతోనే ఆక్రమించలేరు.. హర్మూజ్ జలసంధి ఇరాన్‌దే: ట్రంప్ ప్రకటనపై ఇరాన్ కౌంటర్

హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానన్న ట్రంప్

ట్రంప్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఇరాన్ మంత్రి కాజెమ్ గరీబాబాడీ

హర్మూజ్ పై పూర్తి నియంత్రణ తమ చేతుల్లోనే ఉంటుందని వ్యాఖ్య

ఢిల్లీ: అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై అమెరికా, ఇరాన్ దేశాల మధ్య మాటల యుద్ధం ఒక్కసారిగా తీవ్రరూపం దాల్చింది. ఇరాన్‌తో జరుగుతున్న పోరులో విజయం సాధించిన అనంతరం హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా ప్రకటిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ విదేశాంగ శాఖ అత్యంత ఘాటుగా స్పందించింది. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియా వేదికగా తీవ్రంగా మండిపడిన ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కాజెమ్ గరీబాబాడీ, ఒక సోషల్ మీడియా ట్వీట్ ద్వారానో, యుద్ధనౌకలతో బెదిరించడం ద్వారానో లేదా ఎన్నికల ఉపన్యాసాలతోనో హర్మూజ్ జలసంధిని ఎవరూ ఆక్రమించలేరని స్పష్టం చేశారు. హర్మూజ్ జలసంధి ఇరాన్‌దేనని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్ విధించిన షరతులను అంగీకరించే వరకు జలసంధిని మూసివేయడం లేదా తెరవడం పూర్తిగా ఇరాన్ కమాండ్ నియంత్రణలోనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతానికి పైగా జరిగే ఈ వ్యూహాత్మక మార్గంలో అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో గ్లోబల్ మార్కెట్‌లో చమురు ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది.

# రాష్ట్రపతి భవన్ 'ఎట్ హోమ్'లో ఈసారి ఏం వడ్డిస్తారో తెలుసా?

రాష్ట్రపతి భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం అంటే ప్రత్యేకతే. ఈసారి ఆ ప్రత్యేకత విందులోనూ కనిపించనుంది. దేశం నలుమూలల రుచులను ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా 'ఎట్ హోమ్' విందు మెనూను సిద్ధం చేశారు. నాలుగు రాష్ట్రాల సంప్రదాయ వంటకాలతో అతిథులకు విందు ఇవ్వనున్నారు. మధ్యప్రదేశ్, గోవా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర రుచులు ఈ మెనూలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

మధ్యప్రదేశ్ రుచి

మెనూలో ఇండోరీ పోహా ప్రత్యేకంగా నిలవనుంది. అటుకులతో తయారయ్యే ఈ వంటకానికి జీరావన్ మసాలా, సేవ్, కొత్తిమీర, ఉల్లిపాయ, దానిమ్మ గింజలు జోడిస్తారు. కారం, పులుపు, తీపి, కరకరలాడే రుచులు కలిసిన ఈ పోహా ఇండోర్ ప్రత్యేకతను చాటనుంది.

గోవా నుంచి రెండు తీపి వంటకాలు

గోవాకు చెందిన పటోలియో మెనూలో ఉంది. పసుపు ఆకుల్లో బియ్యపు పిండితో చేసిన మిశ్రమాన్ని చుట్టి ఆవిరిపై ఉడికిస్తారు. లోపల కొబ్బరి, బెల్లం, యాలకుల మిశ్రమం ఉంటుంది. డోడోల్ మరో గోవా ప్రత్యేకత. కొబ్బరి పాలు, బెల్లం, బియ్యపు పిండితో తయారయ్యే ఈ తీపి వంటకం మృదువుగా, చిక్కగా ఉంటుంది.

ఛత్తీస్‌గఢ్ సంప్రదాయ రుచులు

ఛత్తీస్‌గఢ్ నుంచి మినీ ఫర్రా, బఫౌరీ విందులో చోటు దక్కించుకున్నాయి. బియ్యపు పిండితో చేసే ఫర్రాలో శనగపప్పు, మసాలాలు కలుపుతారు. బఫౌరీని శనగపప్పుతో తయారు చేసి ఆవిరిపై ఉడికిస్తారు. చట్నీతో కలిపి వడ్డిస్తారు.

మహారాష్ట్ర రుచి

మహారాష్ట్ర నుంచి ఖమాంగ్ కాక్డీని ఎంపిక చేశారు. దోసకాయ, కొబ్బరి, వేయించిన పల్లీలు, పచ్చిమిర్చి, కొత్తిమీరతో దీన్ని తయారు చేస్తారు. ఆవాలతో చేసే తాలింపు దీనికి ప్రత్యేకమైన రుచిని ఇస్తుంది.

చిరుధాన్యాలతో పాయసం

కోడో మిల్లెట్ ఖీర్ ఈసారి మరో ప్రత్యేక ఆకర్షణ. కోడో మిల్లెట్, పాలు, చక్కెర లేదా బెల్లంతో దీన్ని తయారు చేస్తారు. యాలకులు, కుంకుమపువ్వు, డ్రై ఫ్రూట్స్ జోడించి వడ్డిస్తారు. ఈ విందుకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, రాజకీయ ప్రముఖులు, దౌత్యవేత్తలు, విదేశీ రాయబారులు సహా 500 మందికిపైగా అతిథులు హాజరుకానున్నారు. భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, ప్రకృతితో ప్రజల అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈసారి విందును రూపొందించారు.

# ఎస్ ఐ ఆర్ పై ఈనెల 27న ప్రతి గ్రామంలో గ్రామ సభలు:-మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్) : ఈనెల 27వ తేదీ గురువారం రోజున ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీ వెంకట్ రాములు ఓ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎస్ఐ ఆరుకు సంబంధించి బిఎల్ఓ ల ద్వారా నోటీసులు వచ్చిన వారికి 27వ తేదీన గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని. ఇప్పుడు నోటీసులు బిఎల్ఓ ల ద్వారా అందే వారికి మరో రోజు గ్రామ సభలు ఒకేరోజు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ సభ ప్రారంభం కాగానే ముందుగా తమ పేరు ఓటర్ లిస్టులో ఉన్నదా లేదా ఒకసారి చూసుకోవాలి. చూసుకొని ఆ తర్వాత నోటీసులు వచ్చిన వారు రానివారు పూర్తి వివరాలు తెలుసుకొని తమ ఓటును భద్రంగా ఉంచుకునేందుకు సంబంధిత అధికారులతో చర్చించాలి. కావున గ్రామంలోని ప్రతి కుటుంబ సభ్యులు కచ్చితంగా గ్రామపంచాయతీ దగ్గర నిర్వహించే గ్రామ సభలో కచ్చితంగా పాల్గొని తమ ఇంటిలోని ఓటరు సభ్యులకు సంబంధించిన ఓట్లు ఓటర్ లిస్టులో ఉన్నాయా లేదా పూర్తిగా తెలుసుకొని అందుకు సంబంధించిన తగు ఆధారాలను సంబంధిత అధికారులకు అందజేయాలని మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు పేర్కొన్నారు

# పురాతన వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం

8వ వార్డులో కిష్టమ్మ గుడి తండాలో పురాతన వేణుగోపాలస్వామి

- పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పిఏసిఎస్ చైర్మన్ పార్థసారథి, వార్డు కౌన్సిలర్ అబీబ్ ఉన్నిసా అయూబ్, ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణం పనులు

-వేల సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి దేవాలయం

-శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం పేరున వందల ఎకరాల భూములు

-వేణుగోపాల స్వామి దేవాలయ పునర్నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతున్నదని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, వార్డ్ కౌన్సిలర్ హబీబ్ ఒనిసా అయూబ్, అన్నారు. బుధవారం పరిగి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదవ వార్డులో ఉన్న కిష్టమ్మ గుల్ల తండా శివారులోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం సందర్శించి పనులు ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పరిగి నియోజకవర్గంలోని ప్రతి దేవాలయాన్ని పునర్నిర్మాణం పనులు చేపడుతున్నారని ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం పునర్నిర్మాణం పనులు చేపట్టడం జరుగుతున్నదని ఆలయం అభివృద్ధి చేయడమే కాకుండా ఆలయానికి సంబంధించిన ప్రతిది కూడా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి కాపాడేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని పరిగి నియోజకవర్గంలోని భక్తులకు అందుబాటులో తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని త్వరలోనే భక్తులకు అందుబాటులోకి శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయాన్ని పునర్నిర్మాణం పనులు చేసేందుకు కాంట్రాక్టర్ నిత్యం దగ్గర ఉండి పనులు చేయిస్తున్నారని వారు పేర్కొన్నారు. జిల్లాలోనే పరిగి నియోజకవర్గంలోని మున్సిపల్ కేంద్రంలో ఉన్న ఎనిమిదో వార్డులో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఉండడం పరిగి ప్రజల అదృష్టంగా భావిస్తున్నారని పేర్కొన్నారు. అందుకే పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నిత్యం భక్తులకు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం అందుబాటులో తీసుకురావాలని సంకల్పంతో ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా శిథిలావస్థలో దేవాలయం ఉన్నదని పేర్కొన్నారు. శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా దేవాలయాన్ని ప్రజలకు భక్తులకు అందుబాటులో తీసుకొచ్చే కార్యక్రమంలో భాగంగా పరిగి నియోజకవర్గానికి సంబంధించి పరిగి మున్సిపల్ కేంద్రానికి సంబంధించి సలహాలు సూచనలు ఎంతో గాను అవసరం భక్తులు పెద్దలు అందరూ ఈ పుణ్య కార్యక్రమములో భాగస్వాములు కావాలని వారు కోరారు.



# పేదవాడి సొంతింటి కల నెరవేరింది -మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు

మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ పుల్లారెడ్డి, పరిగి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఆనం ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి (నస్కల్) దండు అశోక్, రామచంద్రయ్య తో కలసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): ఇందిరమ్మ ఇండ్లతో పేదవాడి సొంతింటి కలను ప్రభుత్వం నిజం చేస్తున్నదని పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు అన్నారు. బుధవారం పరిగి మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట్ రాములు మాట్లాడుతూ పరి ఎమ్మెల్యే టి



రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు పరిగి మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన పేద ప్రజలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారై సొంత ఇంటి కలను నెరవేర్చడం జరుగుతున్నదని వారు పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు కట్టుకోవాలని ఎన్నో ఆశలు ఉంటాయని ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేరుస్తున్నదన్న విషయాన్ని పేర్కొన్నారు. ఇప్పటికీ పరిగి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని మరికొన్ని ఇల్లు నిర్మాణ దశలో ఉన్నాయని రెండో విడతలో కూడా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్న విషయాన్ని మండల పార్టీ అధ్యక్షులు జి వెంకట రాములు తెలిపారు. ఇప్పుడు కూడా మాదారం గ్రామంలో అరువులైన వారు ఇంకా ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వస్తే వెంటనే వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయ పార్టీల గురించి మా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతారని అభివృద్ధి విషయంలో వచ్చినప్పుడు పార్టీలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతారని మండల పార్టీ అధ్యక్షుడు జీ వెంకట రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిలుకమారి వెంకటయ్య, మాజీ సర్పంచ్ గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, రంగంపల్లి దొర, మాదారం గ్రామానికి సంబంధించిన తదితర నాయకులు పాల్గొన్నారు

# నాకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ఆదుకోండి!



-బాధితురాలు యాదమ్మ

పిల్లలు ఉన్నారు. భర్త చనిపోయాడు ఉన్న బండలిల్లు కూలిపోవడానికి సిద్ధంగా ఉంది ఇంటిపై ప్లాస్టిక్ కవర్లు కప్పాను నన్ను ఆదుకోండి సార్

వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): నాకు పిల్లలు ఉన్నారు నా భర్త చనిపోయిండు ఉండడానికి సొంతం ఇల్లు లేదు ఉన్న కాస్త బండలిల్లు కూలిపోవడానికి సిద్ధంగా ఉంది బండల ఇంటిపై ప్లాస్టిక్ కవర్లు కప్పాను వర్షం భారీ వర్షం పడితే ఇల్లు కూలిపోతుంది దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని పరిగి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన గంధం యాదమ్మ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నది. అయ్యా అధికారులు నా ఇల్లును చూడండి సంబంధిత నాయకులు నా ఇల్లును గమనించండి నాకు ఉండడానికి ఇల్లు ఇవ్వండి అంటూ పేద బాధితురాలు మొరపెట్టుకుంటున్నది. సంబంధిత అధికారులు నాకు న్యాయం చేయాలని కోరుకుంటూ గ్రామంలో మీడియా ముందు వాపోయింది. గ్రామానికి సంబంధించిన వ్యక్తుల సైతం భరత చనిపోవడం పిల్లలు చిన్నగా ఉండడం ఉన్న బండలిల్లు వర్షం పడితే చాలు ప్రతి చినుకు ఇంట్లోనే కురుస్తున్నదని అందువల్లనే ఇంటిపై ప్లాస్టిక్ కవర్లు కప్పుకున్నట్లు స్థానికులు సైతం పేర్కొంటున్నారు. ఇందిరమ్మ ఇల్లు గ్రామ గ్రామాన ఇస్తున్నారని తెలిసిన తర్వాత నేను సొంతం ఇల్లు కట్టుకుంటాను అన్న ఆశ నాలోపట బలంగా వచ్చింది. అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారు అంట సార్ నాకు కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి సార్ అంటూ మీడియా ముందు వాపోయ్యింది. గ్రామంలో నాయకులు అందరూ సహకరించి ఇందిరమ్మ కమిటీలో నాకు ఇల్లు అవకాశం కల్పించి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని గ్రామస్తులను గ్రామ కమిటీని ఇందిరమ్మ కమిటీని గ్రామ సర్పంచిని సైతం గంధం యాదమ్మ తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు. బ్రతుకు భారంగా ఉన్నదని ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తనను ఆదుకోవాలని లేదంటే ఇల్లు ఏ క్షణానైనా కూలిపోయే అవకాశం ఉందని ఖచ్చితంగా నాకు అవకాశం కల్పించాలని గంధం యాదమ్మ రాష్ట్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు సంబంధిత అధికారులు తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు ఇందిరమ్మ కమిటీలో కచ్చితంగా నాకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు గంధం యాదమ్మ

### బీజేపీ జాతీయ సెల్స్ సహ సమన్వయకర్తగా

# ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి

ఢిల్లీలో నూతన బాధ్యతలు స్వీకరించిన విష్ణువర్ధన్ రెడ్డి



ఢిల్లీ, మహి న్యూస్, ఆగస్టు 26: బీజేపీ జాతీయ సెల్స్ సహ సమన్వయకర్తగా ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో నూతన బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అన్ని సెల్స్ విభాగాల సమన్వయకర్త, మధ్యప్రదేశ్ మాజీ బీజేపీ అధ్యక్షుడు విష్ణుదత్ శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నేతలు, మాజీ పార్లమెంట్ సభ్యుడు జి.వి.ఎల్. నరసింహారావు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు, బీజేపీ సీనియర్ నేత భాను ప్రకాష్ రెడ్డి, ఇతర పార్టీ ప్రముఖులు, కేంద్ర పార్టీ కార్యాలయ సిబ్బంది పాల్గొని విష్ణువర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ వివిధ సెల్స్ విభాగాల పనితీరును మరింత విస్తృతం చేయడంతో పాటు, భవిష్యత్ పార్టీ కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకుంటానని తెలిపారు. పార్టీ అప్పగించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి అన్ని సెల్ విభాగాలను సమర్థవంతంగా వినియోగించుకుంటామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా చేపట్టే కార్యక్రమాల్లో పార్టీ సెల్ విభాగాలను కీలక భాగస్వాములుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని పార్టీ కీలక సెల్ విభాగాలను పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుకైన భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు.

## కోరింగ అభయారణ్యాన్ని సందర్శించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ట్రైనీలు



తాళ్లరేవు, మహి న్యూస్, ఆగస్టు 26: కాకినాడ జిల్లా కోరింగ అభయారణ్యాన్ని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ట్రైనీలు బుధవారం సందర్శించారు. స్టడీ టూర్‌లో భాగంగా చొల్లంగిలోని కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం (సీబీఈటీ) కేంద్రాన్ని సందర్శించి, అక్కడి పర్యావరణ పరిరక్షణ, మడ అడవుల సంరక్షణకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్, ఎఫ్‌బీఓ కె. మహేష్‌లు మడ అడవుల విశిష్టత, వన్యప్రాణుల సంరక్షణ, సముద్ర తాబేళ్ల ప్రాముఖ్యత తదితర అంశాలను ట్రైనీలకు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో మడ అడవుల పాత్ర, జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ చి. మంజుక్, ఎఫ్ఎస్ఓ ఎస్. వీరభద్రరావు, సీహెచ్. ధనలక్ష్మి, పి. సంధ్యారాణి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### మదర్ థెరిసా జయంతి సందర్భంగా

## ఘనంగా సేవా కార్యక్రమాలు

పేదలకు పండ్లు, బ్రెడ్లు, దుప్పట్లు పంపిణీ




ఐ. పోలవరం, మహి న్యూస్, ఆగస్టు 26: సమసమాజ స్థాపనకు, సమాజంలోని పేదలు, నిరుపేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి దివంగత మదర్ థెరిసా చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని మురమళ్ల ఆటో యూనియన్ అధ్యక్షుడు వీధి శేఖర్‌బాబు అన్నారు. పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మదర్ థెరిసా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తమ సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. మదర్ థెరిసా 13వ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఐ.పోలవరం మండలంలో వీధి శేఖర్‌బాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత మదర్ థెరిసా చిత్రపటానికి శేఖర్‌బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మదర్ థెరిసా పేరుతో శేఖర్‌బాబు ఏర్పాటు చేసిన సేవా ఫౌండేషన్ ద్వారా వికలాంగులు, వితంతువులు, నిరుపేదలు, ఇతర అణగారిన వర్గాలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వైఎస్సార్‌సీపీ నాయకురాలు ఉందుర్తి ఈశ్వరీభాయ్ పేర్కొన్నారు. మురమళ్ల, కొత్తమురమళ్ల, ఐ.పోలవరం, కొమరగిరి, చిన్న కొమరగిరి గ్రామాల్లోని వికలాంగులు, వితంతువులకు, అలాగే మురమళ్లలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నిరుపేదలకు రగ్గులు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొగాకు రంగా, సవరపు ప్రసాదరావు, మార్తా కిరణ్‌కుమార్, పేరాబత్తుల రాజా, ఆటో యూనియన్ నాయకులు బత్తిన బుజ్జి, వీధి చిరంజీవి, నెయ్యి బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి అత్యాధునిక ప్రింటర్ కం జిరాక్స్ మెషిన్ విరాళం



ఇంద్రకీలాద్రి/విజయవాడ, మహి న్యూస్, ఆగస్టు 26: విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన కార్యాలయ అవసరాల నిమిత్తం ప్రముఖ సంస్థ 'ఆర్‌వీ డిజిటల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' వారు సుమారు రూ. 1,01,000/- (ఒక లక్షా ఒక వెయ్యి రూపాయలు) విలువైన అత్యాధునిక ప్రింటర్ కం జిరాక్స్ మెషిన్‌ను విరాళంగా అందజేశారు. విజయవాడ నగరంలో ఆర్‌వీ డిజిటల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా, సదరు బ్రాంచ్‌లోని మొట్టమొదటి ప్రొడక్ట్ అయిన ప్రసిద్ధ కోనికా మినోల్టా కంపెనీకి చెందిన జిరాక్స్, ప్రింట్, మరియు కలర్ స్కాన్ సదుపాయాలు కలిగిన అధునాతన మల్టీఫంక్షన్ మెషిన్‌ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రామడుగు వెంకట్రావు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) చేతుల మీదుగా దేవస్థానానికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ.. దేవస్థాన పరిపాలనా విభాగం, భక్తుల సేవా అవసరాల కోసం తమ నూతన వ్యాపార ప్రారంభ మొదటి ఉత్పత్తిని అమ్మవారి సేవకు వినియోగించేలా ముందుకు వచ్చిన దాత కు శ్రీ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అనంతరం దాతలకు శ్రీ అమ్మవారి శేషవస్త్రాలు, అందజేసి వేద ఆశీర్వచనం గావించారు.

# స్థానిక ఎన్నికల సంగ్రామానికి తెరలేచేనా?

నవంబర్‌లోపు ఎన్నికలు పూర్తి చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు

బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు కేబినెట్ ఆమోదం.. కూటమిలో అభ్యర్థుల ఎంపికపై చర్చలు



రాజోలు, మహిన్యూస్, నవంబర్ 26: ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ఊపందుకుంటోంది. నవంబర్‌లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకుంది. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించి స్థానిక సంస్థలకు కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి స్థానిక సంస్థలకు అందే నిధులను సద్వినియోగం చేసుకునే దిశగా ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. మున్సిపాలిటీల్లో మేయర్, మున్సిపల్ చైర్మన్‌లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకునే విధానంపై కూడా చర్చ సాగుతోంది. అదే సమయంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం లభించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేసే అవకాశం కనిపిస్తోంది.

కూటమిలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి భాగస్వామ్య పక్షాలు స్థానిక ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగేందుకు కసరత్తు చేస్తున్నాయి. పోటీ చేయాల్సిన స్థానాలు, అభ్యర్థుల ఎంపికపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. స్థానిక స్థాయిలో కూటమి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ఇప్పటికే ఎన్నికల సన్నాహాల్లో నిమగ్నమయ్యాయి.

మరోవైపు వైసీపీ కూడా స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా అభ్యర్థులను బరిలో నిలపాలని పార్టీ అధినేత జగన్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణులు కూడా క్షేత్రస్థాయిలో కార్యాచరణకు సిద్ధమవుతున్నాయి.

సోషల్ మీడియాలో పుకార్ల జోరు

ఎన్నికలపై స్పష్టత పెరుగుతుండటంతో స్థానిక నాయకుల్లో రాజకీయ జోష్ నెలకొంది. తమ రాజకీయ భవిష్యత్తుపై ఆశావహులు లెక్కలు వేసుకుంటూ అభ్యర్థిత్వాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీ వేదికగా చేసిన వ్యాఖ్యలతో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలనే భావన స్థానిక నాయకుల్లో బలపడింది. ఇదిలా ఉండగా సోషల్ మీడియాలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్, రిజర్వేషన్లు, అభ్యర్థుల ఎంపికకు సంబంధించి రకరకాల ప్రచారాలు, పుకార్లు వైరల్ అవుతున్నాయి. అధికారిక ప్రకటన వెలువడే వరకు వీటిని విశ్వసించవద్దని రాజకీయ వర్గాలు సూచిస్తున్నాయి. మొత్తంగా స్థానిక ఎన్నికల వాతావరణం వేడెక్కుతుండటంతో గ్రామం నుంచి పట్టణం వరకు రాజకీయ సందడి నెలకొంది. ఎప్పుడైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో ప్రధాన రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయిలో తమ బలాబలాలను అంచనా వేసుకుంటున్నాయి.

# మంగళగిరిలో ఆధునిక హంగులతో మోడల్ రైతు బజార్ ఏర్పాటు

రేపు మోడల్ రైతు బజార్ నిర్మాణ పనులకు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన

రూ.18 కోట్లతో 5.90 ఎకరాల్లో రిటైల్ మరియు హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ నిర్మాణం



మంగళగిరి, ఆగస్టు 26(మహి న్యూస్ ప్రతినిధి): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. పారిశ్రామిక పురోగతికి, మౌలిక వసతుల కల్పనకు ఈ ప్రాంతం కేరాఫ్ అడ్రస్ గా మారుతోంది. ప్రజాదరణతో పాటు పరిపాలనా దక్షత తోడవడంతో మంగళగిరి నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంగళగిరి పట్టణంలోని నిడమర్రు రైల్వే గేట్ వద్ద మోడల్ రైతు బజార్ నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. ఆధునిక హంగులతో చేపట్టే రిటైల్ అండ్ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ నిర్మాణ పనులకు గురువారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేయనున్నారు.

రూ.18 కోట్లతో 5.90 ఎకరాల్లో మోడల్ రైతు బజార్ నిర్మాణం

మంగళగిరిలో ఏర్పాటుచేయనున్న మోడల్ రైతు బజార్ ను 5.90 ఎకరాల విస్తీర్ణంలో రూ.18 కోట్ల అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ రిటైల్, హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ను నిర్మించనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71,925 చదరపు అడుగులుగా ఉండనుంది. రిటైల్ మార్కెట్ లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటుచేయనున్నారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60షాపులు ఏర్పాటుచేస్తారు. అదేవిధంగా హోల్ సేల్ మార్కెట్ లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. 61.4 చ.మీల విస్తీర్ణంలో కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, 144.6 చ.మీ విస్తీర్ణంలో అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, 190 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్యాంటీన్, ప్రజల కోసం 130 చ.మీల విస్తీర్ణంలో మరుగుదొడ్లు నిర్మించనున్నారు. సరుకులు తరలించే వాహనాలు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కోసం పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేయనున్నారు. వాటర్ సంప్, ఓవర్ హెడ్ ట్యాంక్, సెప్టిక్ ట్యాంక్, ట్రాన్స్ ఫార్మర్, జనరేటర్, గార్బేజ్ కలెక్షన్, ఆర్గానిక్ కన్వర్టర్, టెర్రస్ సోలార్ ఎనర్జీ ప్యానల్స్ వంటి సదుపాయాల కోసం ప్రత్యేక స్థలం కేటాయించడం జరిగింది.

# "ప్లాస్టిక్ పాపం.. డ్రైనేజీలకు శాపం!"

మురుగు కాలువల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు -- మరుగున పడిన ప్లాస్టిక్ నిషేధం



అనంతపూర్ మహిన్యూస్ ఆగష్టు 26: నగరంలోని త్రివేణి సమీపంలోని డ్రైనేజీ కాలువ, సోమనాథ్‌నగర్‌లోని మరువవంక కాలువ, పెన్నార్ భవన్ పక్కన ఉన్న కాలువతో పాటు పలు నివాస ప్రాంతాల్లోని మురుగు కాలువలు గత పది రోజులుగా దుర్గంధం వెదజల్లుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్, థర్మోకోల్, ఇతర ఘన వ్యర్థాలు కాలువల్లో పేరుకుపోవడంతో మురుగునీటి ప్రవాహానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షం కురిసినప్పుడు ఈ కాలువలు పొంగిపొర్లి రోడ్లపైకి, లోతట్టు ప్రాంతాల్లోని నివాసాల్లోకి మురుగునీరు చేరే ప్రమాదం ఉంది. ఇప్పటికే డ్రైనేజీ కాలువల సమీపంలోని దుకాణాలు, నివాస ప్రాంతాల్లో దుర్గంధం తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ప్రచారానికే పరిమితమైన ప్లాస్టిక్ నిషేధం



"ప్లాస్టిక్ నిషేధం" అనే నినాదం పాలకుల ప్రకటనల్లో, ప్రచార కార్యక్రమాల్లో మాత్రమే కనిపిస్తోంది. ఆచరణలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. మార్కెట్లలో, రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, ఫ్లెక్సీలు, ఇతర వ్యర్థాలు కనిపిస్తున్నాయి. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పండుగలు, జాతరలు, పుట్టినరోజులు, రాజకీయ నాయకుల పర్యటనల సందర్భంగా నగరమంతా భారీగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. రహదారులు, కూడళ్లు, వంతెనలు, వీధులు అనే తేడా లేకుండా బ్యానర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఈ ప్రచార ఆర్భాటానికి వెచ్చించే డబ్బులో కొంతైనా ప్రజా ప్రయోజనాల కోసం వినియోగిస్తే డ్రైనేజీ కాలువల పూడికతీత, పారిశుధ్య పనులను మెరుగుపరచవచ్చు.

ప్లాస్టిక్‌తో విడదీయరాని బంధం

మన దైనందిన జీవితంలో ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. చెప్పులు, పెన్నులు, దువ్వెనలు, నీటి బాటిళ్లు, ప్లేట్లు, ఆహార ప్యాకేజింగ్ తదితర అనేక వస్తువుల్లో ప్లాస్టిక్‌ను విస్తృతంగా ఉపయోగిస్తున్నాం. మార్కెట్‌కు లేదా సంతకు వెళ్లేటప్పుడు పునర్వినియోగ సంచులు తీసుకెళ్లే అలవాటు తగ్గిపోయింది. మాంసం, చికెన్ కొనుగోలు చేసేటప్పుడు కూడా స్టీల్ లేదా పునర్వినియోగ పాత్రలు తీసుకెళ్లకుండా ఒకదాని తర్వాత మరొకటి ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయించుకునే పరిస్థితి నెలకొంది. ఒ క్కసారి ఉపయోగించి పారేసే సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగం తగ్గించకపోతే పర్యావరణంపై దీర్ఘకాలిక ప్రభావం తప్పదు. మూగజీవాలకు ప్రాణాంతకంగా ప్లాస్టిక్‌రోడ్లపై, చెత్తకుప్పల్లో పడేసిన ప్లాస్టిక్ కవర్లను పశువులు ఆహారంతో పాటు మింగుతున్నాయి. ప్లాస్టిక్‌ను జీర్ణించుకునే సామర్థ్యం పశువులకు లేకపోవడంతో అది వాటి జీర్ణాశయంలో పేరుకుపోయి తీవ్ర అనారోగ్యానికి, చివరకు మరణానికి దారితీస్తోంది. పశువుల కడుపుల్లో పెద్ద మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయిన ఘటనలు అనేక ప్రాంతాల్లో వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లోకి చేరి నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం వల్ల మురుగునీరు నిలిచిపోతుంది. ఇది దోమలు, ఈగలు, ఇతర కీటకాలు పెరిగేందుకు అనుకూల పరిస్థితులను సృష్టిస్తుంది. తద్వారా ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉంది.

ప్రతి శుభకార్యానికి ఒక ట్రాక్టర్ వ్యర్థమా?

శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు ముగిసిన తర్వాత భారీ మొత్తంలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్లు, వాటర్ బాటిళ్లు, థర్మోకోల్ తదితర వ్యర్థాలు బయటపడుతున్నాయి. కొన్ని కార్యక్రమాల్లో ఒక్క రోజులోనే ట్రాక్టర్ నిండా వ్యర్థాలు పేరుకుపోయే పరిస్థితి కనిపిస్తోంది. ఇది మన వినియోగ సంస్కృతి ఎంతగా మారిపోయిందో తెలియజేస్తోంది. ప్లాస్టిక్ వస్తువులన్నింటినీ ఒక్కసారిగా తొలగించడం సాధ్యం కాకపోయినా, ముఖ్యంగా పలుచని ప్లాస్టిక్ సంచులు, సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని దశలవారీగా తగ్గించాలి. దుకాణదారులు, వినియోగదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలి.

కఠిన చర్యలు అవసరం



డ్రైనేజీ కాలువలను తక్షణమే శుభ్రపరిచి, పేరుకుపోయిన పూడిక, ప్లాస్టిక్, థర్మోకోల్ తదితర వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నాం. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలి. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ సంచుల వినియోగంపై నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి. వ్యాపారులు ప్రత్యామ్నాయంగా వస్త్రం, కాగితం లేదా పునర్వినియోగ సంచులను అందుబాటులోకి తీసుకురావాలి. ప్రజలు కూడా మార్కెట్‌కు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పునర్వినియోగ సంచులను వెంట తీసుకెళ్లే అలవాటును పెంపొందించుకోవాలి. ప్లాస్టిక్ సమస్య కేవలం పారిశుధ్య సమస్య కాదు; అది ప్రజారోగ్యం, పర్యావరణం, జీవావరణం, భవిష్యత్ తరాల జీవన ప్రమాణాలకు సంబంధించిన అంశం. "ప్లాస్టిక్ వాడకం తగ్గిద్దాం -- డ్రైనేజీలను కాపాడుదాం -- పరిశుభ్రమైన నగరాన్ని నిర్మిద్దాం" అనే సంకల్పంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, పౌర సమాజం, ప్రజలు సమిష్టిగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా ముచ్చుకోట సురేష్ బాబు, కార్యదర్శి శ్రీ బాయినేని నాగేంద్ర ప్రసాద్, గౌరవాధ్యక్షులు ప్రొ గంగంపల్లి వెంకటశివారెడ్డి తదితరులు కోరారు.

# రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ల విజిట్:"




రాయచోటి మహిన్యూస్ ఆగష్టు 26: 26-08-2026 వ తేదీన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయధికారి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప. జి .రామ గోపాల్ వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప ను సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.



## ఈ వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ఆహారాలకు దూరంగా ఉండండి..! కొన్నింటిని మచ్చిక చేసుకోండి..



ఫిబ్రవరి అయిపోయిచ్చింది.. అప్పుడే వేసవి ప్రతాపంప్రారంభమైంది. సన్బర్న్ నెమ్మదిగా పెరుగుతోంది. ఈ ఏడాది ఎండ వేడిమి మరింత పెరిగే అవకాశం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన బాధ్యత. అందుకు శరీరాన్ని ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి. వేసవి కాలంలో ఎక్కువగా నూనె, వేపుడు పదార్థాలకు దూరంగా ఉండటం మంచిది. జంక్ ఫుడ్స్ అనారోగ్యం కలిగిస్తాయి. ముఖ్యంగా వేసవిలో ప్రాసెస్ చేసిన, వేయించిన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. నూనె పదార్థాలు తీసుకోవడం వల్ల పొట్ట భారంగా మారి జీర్ణక్రియ మందగిస్తుంది. వేసవి కాలంలో టీ, కాఫీలు తాగడం రోజంతా మానేయాలి. వేడి పానీయాల వినియోగాన్ని తగ్గించండి. లేదంటే అనారోగ్య సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుంది. శరీరం అంతర్గత ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ చెదిరిపోతుంది. చికెన్-మటన్ వంటి ఆహారాలు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. కాబట్టి వేసవిలో మాంసానికి దూరంగా ఉండటం మంచిది. అలాగే స్పైసీ ఫుడ్ ఎక్కువగా తినకూడదు. ఇది అధిక చెమట, నిర్జలీకరణానికి దారితీస్తుంది. కడుపు చల్లగా ఉండేందుకు ఐస్క్రీం, శీతల పానీయాలు వంటివి కూడా తీసుకోవద్దు. ఐస్ క్రీం జీర్ణక్రియ సమయంలో శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. జలుబు, జ్వరం వంటివి ఎటాక్ చేస్తాయి. కాబట్టి ఇలాంటి కృత్రిమ పానీయాలకు దూరంగా ఉండండి.

### వేసవిలో కచ్చితంగా తినాల్సినవి ఇవే..

వేసవిలో ఆహారం తింటూ సులువుగా బరువు తగ్గొచ్చు. వేసవిలో కచ్చితంగా తినాల్సిన ఆహారాలలో సీజనల్ పండ్లయినా పుచ్చకాయలు, మామిడి, బెర్రీలు కచ్చితంగా తినాలి. వాటిలో నీటి శాతం కూడా ఎక్కువ. పైనాపిల్, పీచెస్ వంటివి మన శరీరాన్ని హైడ్రేటింగ్గా ఉంచేందుకు ఉపయోగపడతాయి. అవి తినడం వల్ల అందే క్యాలరీలు తక్కువే. కొవ్వు శాతం సున్నా. వేసవిలో కొబ్బరినీళ్ళకు మించిన ఔషధం లేదు. వీటిలో ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా ఉంటాయి. రోజుకో కొబ్బరి బోండం తాగిన చాలు, రోజంతా శరీరంలో వేడి పెరగకుండా అడ్డుకోవచ్చు. పండ్లు లేదా కూరగాయలతో చేసిన సలాడ్ను రోజూ తినాలి. ఇది తేలికపాటి ఆహారం. శక్తిని మాత్రం అందిస్తుంది.

## ఇదొక్కటి వాడితే చాలు.. చీటికిమాటికీ హాస్పిటల్కు వెళ్లే పనుండదు



ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. చీటికి మాటికి వైద్యుల దగ్గరకు పరుగెడుతూనే ఉంటారు కొందరు. నిజానికి మన వంటిల్లే ఒక దివ్య ఔషధాలయం అని చెప్పవచ్చు. వంటింట్లో ప్రతినిత్యం మనం నిత్యం వాడే పదార్థాల్లోనే చాలా ఔషధాలు ఉన్నాయని మనకు తెలియదు. వాటిలో ముఖ్యమైనది నల్ల జీలకర్ర. ఈ ఒక్కటి మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే ప్రతిసారీ వైద్యుల వద్దకు పరుగెత్తే అవసరం ఉండదంటున్నారు ఆహార నిపుణులు. ఈ నల్ల జీలకర్రను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. నల్ల జీలకర్రలో విటమిన్ ఏ, సీ, బీ, ఫాస్పరస్ వంటివి పుష్కలంగా ఉన్నాయి. నల్లజీలకర్రను ఆయుర్వేదంలో కూడా ఎక్కువగా వాడుతుంటారు. ఉదయాన్నే నల్లజీలకర్రను తీసుకోవడం వల్ల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. నల్లజీలకర్ర వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయి. నల్లజీలకర్ర వాడటం వల్ల రక్త క్యాన్సర్ కణాల అభివృద్ధిని ఆపుతుంది. . శరీరంలో బ్యాక్టీరియాను చంపుతుంది. న్యుమోనియా, చెవి సమస్యలు రావు. నల్ల జీలకర్రను ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగిస్తారు.

## బాబోయ్.. ప్లాస్టిక్ భూతం పగబడుతోంది..! కడుపులో పిండాన్నీ వదలక వెంటాడుతోంది.. శాస్త్రవేత్తల ఆందోళన



సామాన్యుడు తన దైనందిన జీవితంలో ప్లాస్టిక్పై పూర్తిగా ఆధారపడి జీవిస్తున్నాడు. ఉదయం నిద్రలేచి నీళ్లు తాగింది మొదలు.. రాత్రి నిద్రపోయే వరకు ప్రతి పనిలో ప్లాస్టిక్ వాడకం తప్పనిసరి అయిపోయింది. వాటర్ బాటిల్స్, టీ కప్పులు, టీ బ్యాగులు, వాషింగ్ పౌడర్, కాస్మెటిక్ ఉత్పత్తులు మొదలైన వాటిలో కూడా ప్లాస్టిక్ కనిపిస్తుంది. మానవ శరీరానికి ప్రమాదకరమైన మైక్రోప్లాస్టిక్ వీటిలో ఉంటుంది. దీనిపై పరిశోధన చేసేందుకు ఓ టూల్ వచ్చింది. న్యూ మెక్సికో హెల్త్ సైన్సెస్ యూనివర్శిటీలోని శాస్త్రవేత్తలు ఈ మైక్రోప్లాస్టిక్లు మానవుని మావిలో ఎన్ని ఉన్నాయో పరీక్షించడానికి ఈ కొత్త సాధనాన్ని ఉపయోగించారు. టాక్సిలాజికల్ సైన్సెస్ జర్నల్లో ప్రచురితమైన వివరాల ప్రకారం.. సైంటిస్టులు 62 మంది గర్భిణుల శాంపిళ్లను పరిశీలిస్తే ప్రతి గ్రాము కణజాలంలో 6.5 నుంచి 790 మైక్రోగ్రాముల మైక్రో ప్లాస్టిక్ కనిపించింది. వాతావరణంలో మైక్రోప్లాస్టిక్ పరిమాణం పెరుగుతుండడం, ఆరోగ్యంపై ప్రభావం చూపడం ఆందోళన కలిగిస్తోంది. గర్భిణుల్లో మైక్రోప్లాసిక్ రేణువులు పెరుగుతున్నాయంటూ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త పరికరం ద్వారా గర్భిణుల మావిలో మైక్రోప్లాస్టిక్ అవశేషాలు గుర్తించినట్టు న్యూ మెక్సికో హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీ సైంటిస్టులు వెల్లడించారు. ఇలాంటి ప్రమాదకర మైక్రోప్లాస్టిక్ ప్లాసెంటాపై ప్రభావం చూపితే, అది భూమిపై ఉన్న అన్ని క్షీరదాలపై ప్రభావం చూపుతుందని పరిశోధనకు నేతృత్వం వహించిన మాథ్యూ కాంపెన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వాతావరణంలో కనిపించే మైక్రోప్లాస్టిక్లు దాదాపు 40 నుంచి 50 ఏళ్ల నాటివి కావచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, మన శరీరంలోని మైక్రోప్లాస్టిక్ల సాంద్రతలు పెరగడం వల్ల ఇన్ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి, పెద్దప్రేగు క్యాన్సర్, స్పెర్మ్ కౌంట్ తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉండవచ్చని మాథ్యూ కాంపెన్ చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యం సమస్య మరింత తీవ్రమవుతోందని పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. మనం దానిని ఆపకపోతే పర్యావరణంలో మరింత ప్లాస్టిక్ ప్రమాదం మరింతపెరిగిపోతుందని హెచ్చరించారు.

## వేడి నీటిని అతిగా తాగుతున్నారా.. జాగ్రత్త! నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకోండి..?



సాధారణంగా ప్రతి రోజూ ఉదయం గోరువెచ్చని నీరు తాగటం చాలా మందికి అలవాటు ఉంటుంది. అలాగే కొందరు వామ్వాటర్లో నిమ్మకాయ, తేనె కలుపుకుని తాగుతుంటారు. ఇలాంటి అలవాట్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయిన భావిస్తారు. వేడి నీరు తాగటం వల్ల బరువు తగ్గుతారని, ఫ్లూ ఇన్ఫెక్షన్స్ నుంచి బయటపడవచ్చునని భావిస్తారు.. అంతేకాకుండా వేడి నీటి అలవాటుతో మలబద్ధకం సమస్య కూడా దూరమవుతుంది. అయితే, వేడినీరు ఎక్కువగా తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ మందగిస్తుంట. ప్రతిరోజు అన్నీ సమయాల్లో వేడి నీరు తాగితే శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా వేడి నీరు తాగడం వల్ల మెదడు కణాల వాపుకు కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు. ఇది మానసిక సమస్యలకు దారి తీస్తుందని చెప్తున్నారు. సాధారణంగా నీటిని రోజుకు 4 లేదా 5 లీటర్లు తగాల్సివుంటుంది. ఇలా తాగడం వల్ల శరీరంలోని అవయవాల పని తీరు సక్రమంగా జరుగుతుంది. కానీ సాధారణ నీటికి బదులుగా వేడినీటిని తరచూ తాగితే శరీరానికి అవసరమైన మోతాదులో నీరు త్రాగలేము. తద్వారా అదనపు సమస్యలు ఉత్పన్నమవుతాయి. ముఖ్యంగా వేడి నీరు ఎక్కువగా తాగటం వల్ల శరీరం బద్ధకంగా మారిపోతుంది. అంతే కాకుండా మైగ్రేన్, తలనొప్పి, ఒళ్ళునొప్పులు వంటి సమస్యలు కూడా ఏర్పడతాయట. ఇంకా వేడి నీటిని అధికంగా తాగితే అన్నవాహికలోని సున్నితమైన కండరాలు దెబ్బతినే ప్రమాదం ఉందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. వేడినీరు తరచూ తాగడం వల్ల పెదాలు, గొంతు పొడిబారుతుంది. అంతే కాకుండా దంతాలకు తరచూ వేడినీరు తాకితే ఏనామిల్ పొర దెబ్బతిని పంటినొప్పి వంటి సమస్యలు ఉత్పన్నమౌతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి అధికంగా వేడి నీరు తాగకుండా కేవలం అనారోగ్యం బారిన పడినప్పుడు గోరు వెచ్చని నీరు త్రాగడం.. మిగిలిన సమయాల్లో కాచి చల్లార్చిన నీరు త్రాగడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

# దానిమ్మ తొక్కలతో టీ, అద్భుత ప్రయోజనాలు





దానిమ్మ గింజలతో మంచి ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగు పరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అలాగే రక్తహీనతతో బాధపడేవారికి దానిమ్మ గింజల జ్యూస్ బాగా ఉపయోగడపతాయి. అలాగే దానిమ్మ తొక్కలతో చేసిన టీ రెగ్యులర్గా తీసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మరి దానిమ్మ టీ ఎలా చేసుకోవాలో ఒకసారి చూద్దాం. దానిమ్మ తొక్కల్లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలుతో దానిమ్మ తొక్కలతో తయారు చేసిన టీని తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బాడీలోని మలినాల్ని బైటికి పంపించేందుకు, జలుబు దగ్గు, చర్మ సమస్యలు, జుట్టు రాలడానికి చికిత్స చేయడంలో సహాయపడతాయంటున్నారు నిపుణులు ఇంకా మధుమేహం, రక్తపోటు , కొలెస్ట్రాల్ను నియంత్రించడంలో కూడా హెల్ప్ చేస్తుంది. దానిమ్మ తొక్కల టీ తయారీ: దానిమ్మ కాయనుంచి వలిచిన తొక్కల్ని శుభ్రంగా కడిగి తొక్కలను ఎండబెట్టాలి. ఇతర సందర్భాల్లో, మైక్రోవేవ్ ఉపయోగించి వేడి చేయవచ్చు. ఆ తరువాత, పీల్స్ బాగా చూర్ణం చేయాలి. దీన్ని తడి లేని సీసాలో నిల్వ ఉంచుకోవచ్చు. ఒక కప్పు నీటినిలో టీస్పూన్ దానిమ్మ తొక్కలను వేసి బాగా మరిగించాలి. దీన్ని చక్కగా వడకట్టి, రుచికి తగినట్టుగా తేనె కలుపుకొని తాగాలి. ఈ టీని రెగ్యులర్ గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. బాడీ డీటాక్స్పై: విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. శరీరంలోని నెగిటివ్ టాక్సిన్లను బయటకు పంపడంలో సహాయపడుతుంది. చర్మాన్ని బాగా హైడ్రేట్ గా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. వైరల్ జ్వరం, దగ్గు, గొంతు నొప్పి , సాధారణ జలుబు నివారణలో సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన దంతాలు: దానిమ్మ తొక్కలతో తయారు చేసిన టీ తాగడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది: దానిమ్మ తొక్కల్లో టానిన్లుతో పేగుల్లో మంట తగ్గుతుంది. పేగు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తాన్ని కూడా శుభ్రపరుస్తుంది.

### కాబోయే తల్లులకూ మేలు

చివరగా, గర్భిణీ స్త్రీలకు దానిమ్మ తొక్క చాలా మంచిదట. ముఖ్యంగా గర్భధారణ ప్రారంభంలో దాని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణం పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఫోలిక్ యాసిడ్ , విటమిన్ సీ ఎదుగుతున్న పిండానికి సరైన పోషకాహారాన్ని అందిస్తుంది. గర్భిణీ స్త్రీలు జీర్ణక్రియ సమస్యలను నివారిస్తుంది. ఇంకా పిగ్మెంటేషన్, జుట్టు రాలడం సమస్య ఉన్నవారు కూడా దానిమ్మతొక్కల టీని సేవించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# చేపలను తినలేరా.. అయితే ఈ 13 ఫుడ్స్పై ఒక లుక్కేయండి..!



మన శరీరానికి అవసరమయ్యే పోషకాల్లో ప్రోటీన్ కూడాఒకటి. కణాల పెరుగుదలకు వాటి నిర్మాణానికి, ఎముకలను ధృడంగా ఉంచడంలో, హార్మోన్లను ఉత్పత్తిలో, ఎంజైమ్ ల తయారీలో ఇలా అనేకరకాలుగా ప్రోటీన్ మనకు సహాయపడుతుంది. మన శరీరానికి ప్రోటీన్ ఎంతో అవసరం. మన శరీరానికి ఒక కిలో బరువుకు ఒక గ్రాము ప్రోటీన్ అవసరమవుతుంది. అయితే ప్రోటీన్ కలిగిన ఆహారం అనగానే అందరికి చేపలే గుర్తుకు వస్తాయి. చేపలల్లో ప్రోటీన్ ఉన్నప్పటికి అందరూ వీటిని ఆహారంగా తీసుకోలేరు. చేపల కంటే ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలు కూడా అనేకంగా ఉంటాయి. చేపలు వంటి మాంసాహారంతో పాటు వృక్ష సంబంధిత ఆహారాల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మనం మన శరీరంలో ప్రోటీన్ లోపం ఏర్పడకుండా చూసుకోవచ్చు. చేపల కంటే ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో సోయాబీన్స్ కూడా ఒకటి. 100గ్రాముల సోయాబీన్స్ లో 36 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. చికెన్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల చికెన్ లో 31 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఫిట్ గా ఉండాలనుకునే వారు చికెన్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. పల్లీలల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల పల్లీలల్లో 25 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పల్లీలను నానబెట్టి లేదా ఉడికించి తీసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. కోడిగుడ్డులో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాములకు గాను 13గ్రాముల ప్రోటీన్ ను గుడ్లు అందిస్తాయి. వీటిని ఉడికించి తీసుకోవడం మంచిది. బాదంపప్పులను తీసుకోవడం వల్ల కూడా మనం తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. 100 గ్రాముల బాదంపప్పులో 21గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని నీటిలో నానబెట్టి పైన పొట్టును తీసేసి తినడం వల్ల ప్రోటీన్ తో పాటు ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. పాల నుండి తయారు చేసే చీజ్ లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల ప్రోటీన్ లో 11గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. చీజ్ ను సలాడ్ వంటి వాటితో కలిపి తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యాన్ని పొందవచ్చు. శనగలల్లో కూడా ప్రోటీన్ ఉంటుంది. 100గ్రాముల శనగలల్లో 19 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటిని ఉడికించి సలాడ్, సూప్ లేదా కూరగా చేసి తీసుకోవడం వల్ల తగినంత ప్రోటీన్ ను పొందవచ్చు. ప్రోటీన్ కలిగి ఉండే ఆహారాల్లో గుమ్మడిగింజలు కూడా ఒకటి. 100గ్రాముల గుమ్మడి గింజలల్లో 19గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. సలాడ్స్, పెరుగు, ఓట్ మీల్ వంటి వాటిపై ఈ గింజలను చల్లి తీసుకోవచ్చు. పెరుగులో కూడా ప్రోటీన్ ఉంటుంది . 100 గ్రాముల పెరుగులో 11 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. పెరుగును తీసుకోవడం వల్ల ప్రోటీన్ తో పాటు క్యాల్షియం వంటి ఇతర పోషకాలను కూడా పొందవచ్చు. పప్పులల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాములకు గాను 9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. రోజూ మన భోజనంలో పప్పుదినుసులు ఉండేలా చూసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. ఇక పాలల్లో కూడా ప్రోటీన్ ఉంటుంది. 100 గ్రాముల పాలల్లో 8గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఓట్స్ కూడా ప్రోటీన్ ను కలిగి ఉంటాయి. 100గ్రాముల ఓట్స్ లో 26గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఈ విధంగా ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మనం ప్రోటీన్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఇతర పోషకాలను కూడా పొందవచ్చు.

# అధిక ప్రోటీన్లు కూడా ఆరోగ్యానికి హానికరమే.. గుండె, కిడ్నీ, కాలేయంపై ఎఫెక్ట్ అన్న సంగతి తెలుసా..



శరీరాన్ని ఫిట్గా ఉంచడంలో ప్రోటీన్ చాలా ముఖ్యమైనది. కండరాల నిర్మాణానికి, బలాన్ని పెంపొందించడానికి, శరీర పోషణను నిర్వహించడానికి ప్రోటీన్ అవసరం. అందువల్ల రోజువారీ ఆహారంలో ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలైన గుడ్లు, చేపలు, మాంసం, పాలు, పాల ఉత్పత్తులు, కూరగాయలు, పండ్లను చేర్చుకోవాలి. ఇటీవలి అధ్యయనం ప్రకారం అధిక ప్రోటీన్ తీసుకోవడం గుండెకు ప్రమాదకరం. అధిక ప్రోటీన్ గుండెపై మాత్రమే కాదు.. కాలేయం, మూత్రపిండాలపై కూడా ప్రభావితం చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం అదనపు ప్రోటీన్ శరీరంలోకి ప్రవేశించినప్పుడు గుండెకు అనుసంధానించబడిన ధమనుల లోపల ప్రోటీన్ నిక్షేపాలు పేరుకు పోతాయి. ఫలితంగా ధమనులలో రక్త ప్రసరణలో ఇబ్బంది ఏర్పడుతుంది. దీంతో హార్ట్ స్ట్రోక్, ఇతర గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. చాలా మంది ఎక్కువ ప్రోటీన్ పొందడానికి రెడ్ మీట్ లేదా ప్రోటీన్ సప్లిమెంట్స్ ఎక్కువగా తీసుకుంటారు. అయితే చాలా మందికి అవి అదనపు ప్రోటీన్లు కలిగి ఉన్నాయనే విషయం తెలియదు. దీంతో కొందరిలో అధిక ప్రోటీన్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి గుండెకే కాదు, శరీరానికి అవసరమైన అదనపు ప్రోటీన్లు శరీర బరువును పెంచుతాయి. అదనపు ప్రోటీన్ శరీరంలోకి ప్రవేశించినప్పుడు అదనపు అమైనో ఆమ్లాలు స్రవిస్తాయి. ఇవి శరీరంలో కొవ్వుగా నిల్వ చేయబడతాయి. దీనివల్ల శరీరంలో కొవ్వు, బరువు పెరుగుతాయి అదనపు ప్రోటీన్ కాలేయాన్ని కూడా పరోక్షంగా ప్రభావితం చేస్తుంది. ప్రోటీన్లు అధికంగా ఉండే వండిన ఆహారం లేదా ఎక్కువ పాల పదార్థాలను తీసుకోవడం వలన ఫైబర్ లోపానికి కారణాలలో ఒకటి. ఫైబర్ తక్కువగా ఉంటే విరేచనాలకు కారణమవుతుంది. అంతేకాదు మలబద్ధకం సమస్యకు కారణం శరీరంలోని అదనపు ప్రోటీన్ కూడా ఒకటి. అధిక ప్రోటీన్లు మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగిస్తాయి. ఎక్కువ సేపు ప్రోటీన్లు శరీరంలో పేరుకుపోతే కిడ్నీ సంబంధిత సమస్యలు వస్తాయి. దీంతోపాటు జలుబు, తలనొప్పికి కూడా అధిక ప్రోటీన్లు కారణమని తాజా పరిశోధన నివేదిక వెల్లడించింది ప్రోటీన్ల లోపం మైకము, బలహీనత కలిగిస్తుంది. అదేవిధంగా శరీరంలోని అదనపు ప్రోటీన్లు కూడా ఇటువంటి సమస్యలను కలిగిస్తాయి. మలబద్ధకం, తరచుగా పొడి గొంతు కూడా అదనపు ప్రోటీన్ల వల్ల సంభవించవచ్చు. కనుక కండలు తిరిగిన లుక్ కోసం జిమ్ కు వెళ్లేవారు లేదా ప్రోటీన్ సప్లిమెంట్లు తీసుకునే వారు డాక్టర్ లేదా న్యూట్రిషనిస్ట్ సలహా మేరకు అవసరమైన మోతాదులోనే తీసుకోవాలి.

# ఎండు ద్రాక్షతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



ఫీచర్స్ : డ్రై ఫ్రూట్స్, నట్స్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే ఈ రెండింటినీ రోజువారీ డైట్ లో చేర్చుకోవడం మంచిది. ఎండుద్రాక్షలు కూడా గుణాల నిధి, ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ఖీర్, వెర్మిసెల్లి, హల్వా మొదలైన అనేక ఇంటి వంటలలో రుచిని పెంచేందుకు ఎండుద్రాక్షలను ఉపయోగిస్తారు. నీళ్లలో నానబెట్టిన ఎండుద్రాక్షను ప్రతిరోజూ ఉదయం తింటే, అది ఆరోగ్యానికే కాకుండా మీ చర్మానికి, జుట్టుకు కూడా అనేక ప్రయోజనాలను అందిస్తుంది.

### రైసిన్ న్యూట్రిషన్..

ఎండుద్రాక్ష పోషక విలువల పరంగా ఎంతో గొప్పది. ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బి-6, మాంగనీస్, ఐరన్, పొటాషియం, కాపర్ వంటి పోషకాలు ఇందులో లభిస్తాయి. అదే సమయంలో నీటిలో నానబెట్టి తినడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

### రోగ నిరోధక శక్తి బలపడుతుంది..

ఎండుద్రాక్షలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోజూ నానబెట్టిన తర్వాత వాటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. తద్వారా సీజనల్ వ్యాధులు, ఫ్లూ మొదలైన వాటి నుండి రక్షిస్తుంది.

### రక్తహీనతను నివారిస్తుంది..

ఎండుద్రాక్షలో ఎక్కువ మొత్తంలో ఐరన్ లభిస్తుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి అవుతుంది. శరీరంలో రక్తహీనత లోపం ఉండదు. రక్తహీనతతో బాధపడేవారు రోజూ ఉదయాన్నే ఎండు ద్రాక్షను తీసుకోవాలి.

### హృదయం ఆరోగ్యానికి..

పొటాషియం ఎండుద్రాక్షలో లభిస్తుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. తద్వారా మీ గుండెను ఆరోగ్యంగా ఉంటుంది.

### జీర్ణక్రియ మెరుగుపడటం..

ప్రతిరోజూ ఉదయం నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ ఉంటుంది. దీనితో మీరు అజీర్ణం, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి బయటపడొచ్చు.

### బరువు తగ్గడంలో సహాయం..

ప్రతిరోజూ ఉదయం కొద్దిగా నానబెట్టిన ఎండుద్రాక్ష లేదా దాని నీటిని తాగడం వల్ల బరువు తగ్గుతారు. డైటింగ్ లో ఉన్నవారు ఉదయాన్నే నానబెట్టిన ఎండు ద్రాక్షను తినవచ్చు. మోతాదుకు మించి ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారని వైద్యనిపుణులు చెబుతున్నారు.

### చర్మం ఆరోగ్యం కోసం..

ఎండుద్రాక్షలో ఉండే మూలకాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మీ చర్మం పై మచ్చలను తొలగిస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షను తినడం వల్ల కొల్లాజెన్ను పెంచుతుంది. ఇది చర్మాన్ని మెరిసేలా, యవ్వనంగా ఉంచుతుంది.

### ఎముకలు దృఢంగా మారతాయి..

క్యాల్షియం ఎండుద్రాక్షలో కూడా ఉంటుంది. కాబట్టి దీని వినియోగం మీ ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం బలమైన విత్తడానికి ప్రయోజనకరంగా ఉంటుంది.

### కాలేయానికి ప్రయోజనకరమైనది..

ఉదయాన్నే నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం లేదా దాని నీటిని తాగడం మీ కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే దాని వినియోగం కాలేయాన్ని నిర్విషీకరణ చేస్తుంది.

### శక్తి ..

నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వల్ల మీ శక్తిని కూడా కాపాడుకోవచ్చు. రోజంతా ఫిట్గా ఉండేందుకు మీ ఆహారంలో ఎండుద్రాక్షను చేర్చుకోవడం మంచి ఎంపిక.

ఫ్రీ రాడికల్స్ నుండి రక్షణ..

ఎండుద్రాక్షలో ఉండే మూలకాలు ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### ఈ విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ముఖ్యం..

ఏదైనా పరిమిత పరిమాణంలో తీసుకోవడం అవసరం, అదే నియమం ఎండుద్రాక్షకు కూడా వర్తిస్తుంది. సహజ చక్కెర ఎండుద్రాక్షలో కనిపిస్తుంది. కాబట్టి రక్తంలో చక్కెర అధికంగా ఉన్నవారు ఖాళీ కడుపుతో తినకూడదు. అదే సమయంలో, ప్రతిరోజూ 5 నుండి 10 ఎండుద్రాక్షలు సరిపోతాయి. దీని కంటే ఎక్కువ ఎండు ద్రాక్ష తినడం మానుకోవాలి.

## రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ అధికారులు

ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం, హక్కులపై అవగాహన కల్పించిన అధికారులు



రాయచోటి, మహి న్యూస్, ఆగస్టు 26: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రామ గోపాల్ సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ బుధవారం రాయచోటి సబ్ జైలులోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ క్లినిక్‌లోని రిజిస్టర్లను పరిశీలించి, అక్కడ అందుతున్న న్యాయ సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడి వారి కేసుల వివరాలు, న్యాయపరమైన సమస్యలు, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జైలులో ఉన్న ఖైదీలకు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ ద్వారా అందుతున్న న్యాయ సేవలను ఖైదీలు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే ఖైదీలకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయం, సమస్యల పరిష్కారం కోసం లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నంబర్ 15100పై అవగాహన కల్పించారు. ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే రాయచోటి మండల న్యాయ సేవా సమితి లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడపను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, ఖైదీలు పాల్గొన్నారు.




## మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న దేవగుడి నారాయణరెడ్డి



కడప జిల్లా/జమ్మలమడుగు, మహి న్యూస్, ఆగస్టు 26: జమ్మలమడుగు మున్సిపాలిటీలో మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు నిర్వహించిన పండుగ ర్యాలీలో మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీ భక్తిశ్రద్ధలతో కొనసాగింది. మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా సోదరభావం, మత సామరస్యం, ఐక్యతను చాటేలా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, మత పెద్దలు దేవగుడి నారాయణరెడ్డిని కలుసుకుని మాట్లాడారు.

## వరిగ పాపిరెడ్డిగారిపల్లె నూతన అమ్మవారి ఆలయ నిర్మాణానికి గ్రానైట్ విరాళం

రాయచోటి, మహిన్యూస్, ఆగస్టు 26: రాయచోటి మండల పరిధిలోని వరిగ పాపిరెడ్డిగారిపల్లె గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన అమ్మవారి ఆలయానికి, సమీప గ్రామమైన ఎగువ కొత్తపల్లె (ఎండపల్లె)కు చెందిన ఎండపల్లి రవి కుమారులు లక్ష్మీ జశ్వంత్ రెడ్డి, లక్ష్మీ శశాంక్ రెడ్డి తమ తాతయ్య ఎండపల్లి కొండారెడ్డి, నాన్నమ్మ ఎండపల్లి సుబ్బమ్మ పవిత్ర స్మారకార్థం ఆలయ నిర్మాణానికి అవసరమైన గ్రానైట్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, వరిగ పాపిరెడ్డిగారిపల్లె గ్రామ ప్రజలు వారి సేవాభావాన్ని హర్షిస్తూ, ఈ దాతృత్వం నూతన ఆలయ నిర్మాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. అలాగే లక్ష్మీ జశ్వంత్ రెడ్డి, లక్ష్మీ శశాంక్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.

## పోతిరెడ్డిపాడు సందర్శనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి : సిబ్యాల విజయభాస్కర్




రాయచోటి, మహిన్యూస్ ఆగస్టు 26 : రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణ, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గ్రేటర్ రాయలసీమకు దక్కాల్సిన నీటి వాటా సాధన కోసం చేపట్టిన పోతిరెడ్డిపాడు సందర్శన కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేయడమేనని గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ సిబ్యాల విజయభాస్కర్ తీవ్రంగా ఖండించారు. జగన్ ఆదేశాల మేరకు రాయలసీమ నీటి హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టును పరిశీలించేందుకు వెళ్లిన రాయలసీమ లిఫ్ట్, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు అడ్డుకోవడం సరికాదన్నారు. రాయలసీమ ప్రజల నీటి హక్కుల గురించి ప్రశ్నించడం నేరమా.. ప్రాజెక్టులను సందర్శించడం నేరమా.. రాయలసీమకు రావాల్సిన నీటి వాటాపై ప్రభుత్వాన్ని నిలదీయడం నేరమా..? అని ఆయన ప్రశ్నించారు. పోలీసు బలంతో ఒక కార్యక్రమాన్ని అడ్డుకోవచ్చేమో కానీ, రాయలసీమ ప్రజల గొంతును మాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. కృష్ణా, తుంగభద్ర నదుల నుంచి రాయలసీమకు హక్కుగా రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. రాయలసీమ నీటి హక్కుల కోసం జరుగుతున్న పోరాటాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాయలసీమ లిఫ్ట్, గ్రేటర్ రాయలసీమ నీటి సాధన సమితి టాస్క్‌ఫోర్స్ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. పత్రికా ప్రకటనలు, మీడియా సమావేశాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రభుత్వ వైఖరిని ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మాలే వెంకట రమణ, (బుల్లి), బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య, పలువురు పాల్గొన్నారు.

## ఆగస్టు 27న (గురువారం) రాయచోటిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటన

రాయచోటి, మహి న్యూస్, ఆగస్టు 26: రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మరియు అన్నమయ్య జిల్లా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం (ఆగస్టు 27) అన్నమయ్య జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు రాయచోటిలోని క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం వరకు క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. అనంతరం సాయంత్రం చిన్నమండెం మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మల్లూరమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న శ్రీనివాస కల్యాణ మహోత్సవంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దంపత సమేతంగా భక్తిశ్రద్ధలతో పాల్గొననున్నారు. కొత్తపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ మల్లూరమ్మ ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 6 గంటలకు శ్రీనివాస కల్యాణోత్సవం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు హరికథా కార్యక్రమం, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు అన్నమాచార్య కీర్తనలు నిర్వహించడం జరుగుతుంది. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులందరూ సకుటుంబ సపరివార సమేతంగా విచ్చేసి శ్రీనివాస కల్యాణంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస కల్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గౌతమ్, రవిచంద్ర పాఠశాలల్లో ఘనంగా ఓనం వేడుకలు



గాలివీడు: ఆగష్టు26(మహి న్యూస్): కేరళ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఓనం పండుగను గౌతమ్, రవిచంద్ర పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ఆవరణలో సందడి చేశారు. ఓనం పండుగ విశిష్టతను వివరిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు విషయాలను తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఓనం పండుగను పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ ఆటలు నిర్వహించి విద్యార్థులను అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ భారతదేశంలోని వివిధ ప్రాంతాల పండుగలు, సంస్కృతులను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా జాతీయ సమైక్యత, సాంస్కృతిక వైవిధ్యంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుత సమాజాన్ని నెల కోల్పడానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు

గాజుల ఖాదర్బాషా



రాయచోటి, మహిన్యూస్, ఆగస్టు 26: సర్వ మానవాళి శ్రేయస్సు కోసం శాంతిని నెలకొల్పేందుకు కృషి చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటివారి పట్ల ప్రేమ దయను కలిగి ఉంటూ శాంతియుత సమాజాన్ని నెలకొల్పడానికి జీవితకాలం కృషిచేసిన మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదరులందరికీ కూడా మిలాద్.. ఉన్.. నబి. శుభాకాంక్షలు గాజుల ఖాదర్బాషా తెలిపారు. అనంతరం హిందూ, ముస్లిం సహోదరులందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## రాఖీ 'వెలుగు'ల్లో చింతపల్లి సందడిగా మారిన ప్రధాన మార్కెట్

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి

రంగురంగుల రాఖీల కొనుగోలులో నిమగ్నమైన తోబుట్టువులు



ఆగస్టు 26: పవిత్ర రక్షాబంధన్ పండగను పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండల కేంద్రం పండుగ శోభను సంతరించుకుంది. రాఖీ పౌర్ణమి సమీపిస్తుండటంతో పట్టణంలోని ప్రధాన వ్యాపార వీధులు, మార్కెట్ ప్రాంతాలు జనం రద్దీతో కిటకిటలాడుతున్నాయి. చింతపల్లిలోని షాపులన్నీ విభిన్న నమూనాలు, ఆకర్షణీయమైన డిజైన్లు, రంగురంగుల రాఖీలతో కన్నుల పండువగా ముస్తాబయ్యాయి. తమ సోదరుడి మణికట్టుపై మెరిసేందుకు తగిన రాఖీలను ఎంచుకోవడంలో యువతులు, తమ చెల్లెళ్లకు అపూర్వమైన కానుకలు ఇచ్చేందుకు యువకులు ఆసక్తి చూపడంతో వ్యాపార సముదాయాల వద్ద కోలాహలం నెలకొంది. రూ. 10 డిజైనర్ రాఖీల నుంచి రూ. 500 విలువైన ఫ్యాన్సీ, లైటింగ్ రాఖీల వరకు విరివిగా అందుబాటులో ఉన్నట్లు వర్తకులు చెబుతున్నారు. కేవలం పట్టణ ప్రజలే కాకుండా మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం ప్రజలు పెద్ద ఎత్తున చింతపల్లి మార్కెట్‌కు పోటెత్తుతున్నారు. రాఖీలతో పాటు స్వీట్లు, బహుమతుల కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారగా, వ్యాపారాలు మళ్లీ పుంజుకున్నాయని స్థానిక వర్తకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు, పరస్పర రక్షణకు నిదర్శనంగా నిలిచే ఈ పండగను ఏజెన్సీ ప్రాంతంలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు గిరిజనులు, స్థానికులు సమాయత్తమవుతున్నారు.

## వెంకటరాముడు యాదవ్ ను పరామర్శించిన సీపీఐ నాయకులు

అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గ ఆగస్టు 26: పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు, పెద్దవడుగూరు సీపీఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ కు ఇటీవల కర్నూలు జిల్లాలోని శ్రీ చక్ర హాస్పిటల్ లో మోకాలు సర్జరీ చేయించుకున్నారు. సర్జరీ అనంతరం స్వగ్రామమైన తిమ్మాపురంలో విశ్రాంతి తీసుకుంటున్న వెంకటరాముడు యాదవ్ ను బుధవారం సీపీఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధులు, ఎద్దుల సూర్యనారాయణ రెడ్డి, యాడికి మండల సీపీఐ కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, జూటూరు బ్రదర్స్ ఇస్మాయిల్, అబ్దుల్ రజాక్, సుదర్శన్ రెడ్డి లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రాజన్న సిరిసిల్ల సహా రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌అండ్ఆర్ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశం.

సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 26, : సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్), అటవీ సమస్యలను యుద్ధప్రాతి పదికన పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వ హించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయ సముదా యం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఇటీవల సుమారు రూ.2,800 కోట్ల నిధులు విడుదల చేయగా.. రూ.1,080 కోట్లు ఇప్పటికే జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరా యని వెల్లడించారు. అవసర మైతే మరో రూ.6 వేల కోట్లను ఒకేసారి విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్య తా క్రమంలో పరిష్కరించాలని సూచించారు. వచ్చే 45 రోజుల్లో భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ క్యాలెండర్ సంవత్సరంలో భూసే కరణ, ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారానికి రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయ నున్నట్లు మంత్రి తెలిపారు. భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని సూచించారు.రెవెన్యూ అధికారు లతో పాటు స్థానిక ప్రజాప్రతి నిధులతో నిరంతరం సమన్వ యం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు భూసేకరణ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని సూచించారు. రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని స్పష్టం చేశారు

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో 108 కలశాలతో అభిషేకం

కరీంనగర్ జిల్లా, ఆగస్టు 26,: జమ్మికుంట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రవణా నక్షత్రం సందర్భంగా 108 కలశాలతో స్వామివారికి ఘనంగా అభిషేకం నిర్వహించారు.గోవింద నామస్మ రణతో శ్రీ వెంకటేశ్వర స్వామికి 108 కల శాలతో అభిషేకం. స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 108 కలశాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణ ఆచార్యులు వేదమంత్రాలతో స్వామివారికి అభిషేకాలు చేశారు. కలశాలను ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరింపజేయగా భక్తులు తన్మయం చెందారు. స్వామివారి జన్మకు నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా, వర్షాభావ పరిస్థితుల్లో పడుతున్న ఇబ్బందులతో వర్షాలు కురవాలని వేడుకుంటూ స్వామివారికి అభిషేకాలు నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ భజన మండలి బృందం

## అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్



హైదరాబాద్ జిల్లా, ఆగస్టు 26, : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 17 అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. 11 నిర్మాణాలకు యూసీ నోటీసులు జారీ చేశారు. సైబరాబాద్: సైబరాబాద్ మున్సి పల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాల్లో ఉన్న భవనాలపై ఎన్‌ఫోర్స్ మెంట్ చర్యలను ముమ్మరం చేసింది. సీఎంసీ కమిషనర్ ఆదే శాల మేరకు ఈరోజు మూడు జోన్లలో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా మొత్తం 17 అనధికార నిర్మాణాలను కూల్చివేశారు. ఇందులో సెరిలింగంపల్లి జోన్‌లో 7, కూకట్‌పల్లి జోన్‌లో 2, కుత్బు ల్లాపూర్ జోన్‌లో 8 నిర్మాణాలు ఉన్నాయి. కూల్చివేత చర్యలతో పాటు, గుర్తించిన అనధికార నిర్మాణాలకు సంబంధించి 11 ఖజ నోటీసులు జారీ చేశారు. అలాగే మై క్యూర్ , ప్రజావాణి వినతులు మరియు అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహించిన తని ఖీల ద్వారా మొత్తం 54 అనధి కార నిర్మాణాలను గుర్తించారు. అనధికార నిర్మాణాలను ప్రారం భ దశలోనే గుర్తించి, సకాలంలో అవసరమైన చర్యలు చేపట్టే విధంగా గుర్తింపు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నారు. అనధికార నిర్మాణాలపై ప్రతి రోజూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేపట్టి, వాటిని గుర్తించడం, నిబంధనల ప్రకారం సకాలంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకో వడం కోసం సంబంధిత టౌన్ ప్లానింగ్ మరియు ఎన్‌ఫోర్స్ మెంట్ బృందాలు సమన్వయం తో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు.భవన నిర్మాణ నిబంధనల అమలును బలో పేతం చేయడంతో పాటు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మూడు జోన్లలో ఎన్‌ఫోర్స్ మెంట్ చర్యలను సీఎంసీ నిరంతరం పర్యవేక్షించనుంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీ శ్రేణులు సిద్ధం కావాలి

### జిల్లాలో అన్ని స్థానిక సంస్థల స్థానాలను కైవసం చేసుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు సాగాలి

### టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి పిలుపు



కడప, మహి న్యూస్ ఆగస్టు26: స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని, జిల్లాలో అన్ని స్థానిక సంస్థల స్థానాలను కైవసం చేసుకునేలా పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి పిలుపునిచ్చారు. కడప ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో భూపేష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా టీడీపీ పార్లమెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్ఐఆర్, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాలపై జోనల్ కోఆర్డినేటర్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు వరదరాజులు రెడ్డి, మాధవి రెడ్డి, పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవీంద్రారెడ్డితో కలిసి విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో టీడీపీ విజయానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ పదవుల్లో కొనసాగుతున్న నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలించాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే ఎస్ఐఆర్‌లో తొలగించిన ఓట్లను బూత్ లెవెల్ ఏజెంట్ల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పెరిగిన పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పార్టీ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. జిల్లాలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని వంద శాతం త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు పార్లమెంట్ కమిటీ అనుబంధ సంఘాలను కూడా త్వరగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యకర్తల సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపట్టే అంశంపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, టీడీపీ జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, ఎనమల సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి గుర్రప్పతో పాటు పార్లమెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUS-TAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com